# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం13, అక్టోబర్, 2022 | 16 పేజీలు




## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



16లో..

# జనావాసాల్లో టపాసుల దందా

- నిబంధనలకు తూట్లు
- ప్రజల ప్రాణాలకు రక్షణ కరువు
- ఏటా రూ.30కోట్ల అమ్మకం
- లక్షల్లో వ్యాపారుల పన్ను ఎగవేత

2 లో..



జనగామ, ప్రభాతవార్త: ప్రజలే కదా పోతే పోతారు.. ఉంటే ఉంటారు.. అనేవిధంగా జనగామలో టపాసులను పలువురు వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలి బాణాసంచాల అమ్మకాలను పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంతోపాటు, ఆవోపా భవనంలో యథేచ్ఛగా కొనసాగుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. జిల్లాకేంద్రంలో జనావాసాల మధ్య వెలసిన హోల్‌సేల్ దుకాణాల్లో బహిరంగంగా దీపావళి పటాకుల అమ్మకాలు వణుకుపుట్టిస్తున్నాయి. పేలితే ప్రమాదమని తెలిసినా జనసంచారం ఎక్కువగా ఉండే రద్దీ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వీటిని నిల్వచేసుకున్న వ్యాపారులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలాలు

- ఇంటి బై వెరిఫికేషన్‌కు రూ. 40 వేలు డిమాండ్
- మున్సిపల్ అధికారులు రబ్బానీ, రంజిత్
- అవినీతికి కేరాఫ్ గా వరంగల్ మున్సిపాలిటీ



2 లో..

పోచమ్మమైదానం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ నగరంలో వరంగల్ మహానగరపాలక సంస్థలో అవినీతి తారాస్థాయికి చేరిందని చెప్పుకోవచ్చు. గత కొంతకాలంగా మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రజలకు అధికారులు చుక్కలు చూపిస్తూ కనెక్షన్ నుంచి పర్మిషన్ వరకు ప్రతి పనికి ఒక రేటుగా మారి ఉన్నతాధికారుల అండదండలతో కిందిస్థాయి అధికారులు కూడా విచ్చలవిడిగా ప్రజలను దోచుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే నగరంలోని ఓ ఇంటికి సంబంధించిన బై వెరిఫికేషన్ చేయడానికి లంచం తీసుకుంటూ ఇద్దరు మున్సిపల్ అధికారులు ఏసీబీకి చిక్కారు.

## రాష్ట్రస్థాయి క్రీడల నిర్వహణను విజయవంతం చేయండి : పీఓ



2లో..

ఏటూరు నాగారం, అక్టోబర్ 12, ప్రభాతవార్త:

రాష్ట్ర స్థాయి క్రీడల నిర్వహణను విజయవంతం చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకితను అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన అధికారుల సమీక్షా సమావేశంలో పీఓ అంకిత్ మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 20 వరకు మండల కేంద్రంలోని కొమరం భీం స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలు అండర్14, అండర్17 క్రీడలకు ఐటీడీఏలు భద్రాచలం, ఉట్నూరు, ఏటూర్‌నాగారం గిరిజన ఆశ్రమ పాఠశాలల బాల బాలికలు, స్పోర్ట్స్ అధికారులు సుమారు 2 వేల మంది పాల్గొననున్నారని వారికి కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాట్లను ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆయా కమిటీలు బాధ్యతాయుతంగా

## 16న గ్రూప్ I పరీక్ష

- సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి
- జిల్లా కలెక్టర్ కె. శశాంక



16లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఈ నెల 16న నిర్వహించబోయే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో గ్రూప్ 1 పరీక్షా నిర్వాహకులతో జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

## బొల్లెపెల్లిలో పోడు సర్వే వివాదం



- అటవీ అధికారుల అభ్యంతరం
- పోలీసుల జోక్యంతో సుఖాంతం

2లో..

గూడూరు, ప్రభాతవార్త

పోడు భూముల సర్వే వ్యవహారం మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో వివాదాస్పదమైంది. ఆ గ్రామంలో సర్వే చేపట్టేందుకు అటవీ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో వాగ్వివాదానికి దారితీసింది. గొడవ ముదిరే పరిస్థితి ఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి వ్యవహారాన్ని చక్కదిద్దారు.

# వైభవోపేతంగా శ్రీదేవి భూదేవి సమేత వేటవెంకటేశ్వరుని తెప్పోత్సవం

**- గోవిందా.. హరిగోవిందా.. వెంకటరమణ గోవిందా..నామస్మరణాలతో భక్తజనం**

**-భక్తజనంతో పోటేత్తిన శ్రీవారి అలయం ఆవరణం**

*గార్ల, అక్టోబర్12 ప్రభాతవార్త:*

గార్లమండల పరిధి శ్రీవేటవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత వేటవెంకటేశ్వరుని తెప్పోత్సవం బుధవారం సాయంత్రం కనుల పండువగా వైభవంగా జరిపించారు. చుట్టు ప్రక్కల గ్రామాలు, జిల్లాల నుండియే కాకా హైదరాబాద్, నల్గోండ జిల్లాల నుండి వచ్చి దర్శించుకున్న భక్తులు పునీతులైనారు. గార్లమండల పరిధిలోని మర్రిగూడెం సమీపంలో సాక్షాత్తు తిరుపతి ఏడుకొండల స్వామి వేట మార్గాన వచ్చి వెలసిన శ్రీవేటవెంకటేశ్వస్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా ఐదవరోజు తదియ బుధవారం ఉదయం 8గంటలకు అర్చకులు ఆలయ ంలో నిత్యహవన, బలిహరణ, వంటి పూజా కార్యాక్రమాలు, స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు భక్తితో ఘనంగా నిర్వహించారు. మద్యాహ్నం ఒంటి గంట సమయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని గరుఢవాహనంపై భక్తులు శావ నిర్వహించడ ం జరిగింది. స్వయాన ఏడుకొండలవాడు వేటమార్గాన వచ్చి ఇచ్చట నెరిసినట్లు చరిత్ర ద్వారా పెద్దలు, చెపుతున్న మాటలు. ఇచ్చట కోరికలు తీర్చిన స్వామివారికి భక్తులు జంతుబలి ఇవ్వడం ఓప్రత్యేకత. స్వామి



వారి బ్రహ్మోత్స వాలలో ముఖ్య ఘట్టాలైన కళ్యాణ తంతు, తెప్పోత్స వానికి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. ఆలయ ఆవరణంలో ఆనాటి కాలంలో నిర్మించిన కోనేరులో ప్రత్యేకంగా పూలమాలలతో సుంద రంగా అలంకరించిన హంసతెప్పవాహనంపై గోవిందా హరిగోవిందా.. వెంకట రమణగోవిందా గోవిందా... అంటు అర్చకుల, భక్తుల నామస్మరణంతో ఆలయం ఆవరణమంతా మారు మ్రోగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయకమిటి, ప్రజాప్రతి నిధులు, వంశపార్యంపర్య ఆలయ అర్చకులు రామా యణం రామాచార్యులు, యాదగిరిస్వామి, సనత్ కుమారా చార్యులు, శ్రీనివాసామూర్తి, వెంకటరా మస్వామి, సాయిఫణింద్రస్వామి, శేషుస్వామి, మధుస్వామి, గోవిందాస్వామి, అచ్యుతానందా స్వామి, ప్రవీణ్‌కుమార్‌స్వామి తెప్పోత్స వాన్ని కనుల పండువగా అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు తెప్పోత్స వాన్ని కనులారా తనివితీర తిలకించి దర్శించుకొని జన్మసార్థకం చేసుకున్నారు.

ఈతెప్పోత్స వాన్ని గార్లకు చెందిన కోట వంశస్తులు ప్రత్యేకంగా పాల్గొంటారు. ఎస్సై బాణోత్ వెంకన్న నేతృత్వంలో ప్రత్యేక పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి పర్య వేక్షించారు. రైల్వే విశ్రాంత ఉన్నతాధికారి, ఆలయకమిటి మాజీచైర్మన్ భూక్య కస్నానాయక్, లక్ష్మీ దంపతులు, అమ్మపాలెం గ్రామస్తులు, గార్ల మాజి సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్ భారతీదంపతులు, మర్రిగూడెం మాజి సర్పంచ్ మూడ్‌నందులాల్, అమ్మపాలెం గ్రామస్తులు, గార్లమర్రిగూడెం ప్రముఖులు, తిరుమల తిరుపతి దేవస్థాన జిల్లా ప్రచార కమిటీ సభ్యులు మాళోత్



రాములునాయక్, పుల్లఖండం రమేష్‌బాబు దంపతులు, వేమిశెట్టి శ్రీనివాస్ కవితదంపతులు, చంటి, బంజార యువజనసేన సంఘం అద్యక్షులు భూక్య రాంసింగ్, సభ్యులు, గిరి, జవహార్‌లాల్, రమేష్, పుల్లఖండం రాంబాబు దంపతులు, శ్రీనివాస్‌గుప్తాదంపతులు, పుల్లఖండం వేణు కవితదంపతులు, కనఖశేఖరం దంపతులు, పర్చూరి కుటుంబరావు కనకలక్ష్మీ దంపతులు, అధికసంఖ్యలో గార్ల, మర్రిగూడెం భక్తులు, చుట్టుప్రక్కల మండలాల ప్రజలు, ఇతర జిల్లాలకు చెందిన భక్తులు, తదితరులు పాల్గొని

# సమస్యలపై గరంగరంగా సాగిన మండల సర్వసభ్యసమావేశం

**-సమస్యలపై అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు**

*గార్ల, అక్టోబర్12 ప్రభాతవార్త:*

స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ మంధిరంలో బుధవారం ఎంపిపి మూడ్



శివాజీచౌహన్ అద్యక్షతన జరిగిన మండల సాధారణ సర్వసభ్యసమావేశంలో సమస్యల పరిష్కారంపై ప్రజాప్రతినిధులు సంబదిత అధికారుల నిలదీతతో గరం గరంగా సాగింది. మండల కేంద్రంలో 5కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 30పడకల ఆసుపత్రిలో సరియైన వైద్యులు, సిబ్బంది నియమించకపోవడంతో మండల ప్రజలకు అత్యవస సమయంలో మెరుగైన వైద్యం అందక కళ్ళముందు ప్రాణాలు వదులుతున్నారని, రోగులకు అత్యవస సమయంలో సరియైన వైద్యం అందించలేని ఆసుపత్రి ఇంకా ఎన్నిరోజులు అలంకార ప్రాయంగా ఉంచుకుంటారని ఆవేధనతో వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్ సంబందిత అధికారులను నిలదీసారు. స్థానిక మద్యం దుకాణాలు సిండికేట్‌గా మారి ఎమ్మార్పి ధరలకంటే అధికధరలకు మద్యం విక్రయిస్తు మందుప్రియులపై అధికభారం మోపుతున్నా సంబందిత అధికారులు పట్టిపట్టనట్లు చోద్యం చూస్తున్నారని, అంతే కాకుండా గ్రామాలలో గుడుంబా విచ్చలవిడిగా తయారు చేస్తున్నారని అధికారులు చర్యలు తీసుకోవాలని, సంబందిత అధికారులు గైర్హాజరు కావడం పట్ల ఎంపిటిసిలు శీలంశెట్టి రమేష్, గుండెబోయిన నాగమణి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని ముల్కనూరు పంచాయితీలో కట్టుకాలువ మరమ్మతులకు గాను 2021లో ఓఅండ్ఎం 2.90 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయగా మరమ్మతులు చేపట్ట కుండానే బిల్లులు చేసుకున్నారని ముల్క నూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్ ఆరోపించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి రోజు నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రవేటు ఆసుపత్రిలో ప్రసవించి బిడ్డలకు పిహెచ్‌సి ఆద్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలు సంబందిత వ్యాక్సిన్ ఇవ్వడం లేదని ఎంపిటిసి నాగమణి



పిహెచ్‌సి అధికారులను నిలదీశారు. మద్దివంచ గ్రామంలో 116సర్వేనంబర్‌లో ఉన్న భూములను అటవీశాఖ అధికారులు స్వాదీనం చేసుకోవడం ఆపాలని, రైల్వే మూడవ లైన్ నిర్మాణంలో భూములు కోల్పొయిన భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని, బాలాజీతండా మండలంలో 25లక్షల రూపాయల అంచనా వ్యయంతో అంతర్గత సిసిరోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్లు ఏఈ కిషోర్ కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు అజ్మీర బన్సిలాల్, భూక్యమోతిలాల్, మండల కోఆప్షన్ సభ్యులు ఖధీర్‌బాబా, ఎంపిటిసిలు శీలంశెట్టి రమేష్, మాళోత్ వెంకట్‌లాల్, గుండెబోయిన నాగమణి, భట్టు నాగరాజు, ధనియాకుల రాజకుమారి, మంజుల, ఎంపిడిఓ రవీందర్, ఏపిఎం సత్యనారాయణ, వైద్యాధికారి డాక్టర్ రాణాప్రతాప్, రామారావు, రమేష్, వసుందర, వంశీ, శారధ, సజన్‌స్వరూప్, తదితర శాఖల అధజకారులు తదితరులున్నారు.

# గ్రామరెవిన్యూ సేవకుల సమస్యలను పరిష్కరించాలి

*గార్ల, అక్టోబర్12 ప్రభాతవార్త:*

సమస్యలను పరిష్కరించాలని కోరుతు విధులను బహిష్కరించి గత 78రోజులకు పైబడ నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను



పరిష్కరించాలని విఆర్ఏల సంఘం డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని బుధవారం మండల సర్వసభ్యసమావేశంలో సంఘం ఆద్వర్యంలో సమావేశంలో వినతి పత్రం అందించి కోరారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని, విఆర్ఏలను నాల్గవతరగతి ఉద్యోగులుగా గుర్తించాలని సంఘం మండల అద్యక్షులు వెంకన్న, ఉపాద్యక్షులు వెంగళరావు ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ఏసుమల్ల శ్రీను, అనిల్, మౌనిక, తదితరులు వారి వెంట ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

*చెన్నారావుపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాధంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో బుదవారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఖాదర్‌పేట గ్రామానికి చెందిన కూస పరమేష్ అనే ట్రాక్టర్ డ్రైవర్ నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి ఖాదర్‌పేట సమీపంలో మొక్క జొన్న కంకులు పెట్టి రోడ్డు చెంతనే వెళ్తున్నాడన్నారు. ఇదే క్రమంలో నర్సంపేట నుండి నెక్కొండ వైపు వెళుతున్న ఓ కారు అదుపు తప్పి పరమేష్‌ను డీకొట్టిందన్నారు. ఈ ప్రమాధంలో పరమేష్ తలకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. వెంటనే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరళించగా వైద్యుల సూచన మేరకు వరంగల్‌లోని ఎంజిఎంలో చేర్పించారన్నారు. ప్రమాధానిక కారకుడైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు పేర్కొన్నారు.

## పాముకాటుకు గుర్రై బాలుడు మృతి

*నర్సంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త*



పాముకాటుకు గుర్రైన ఏడేళ్ల బాలుడు చికిత్స పొందుతూ హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో బుదవారం మృతి చెందడంతో మండలంలోని మహేశ్వరం గ్రామంలో విశాదం నెలకొంది. గ్రామానికి చెందిన వీరమల్ల మన్వీష్‌రెడ్డి(7) దసరా పండుగ సందర్భంగా అమ్మమ్మ గారి ఇంటికి వెళ్లి సంతోషంగా గడిపి రాత్రి సమయంలో నిద్రిస్తున్న వేళ ఆ బాలుడిని పాముకాటు వేసింది. వెంటనే అతనిని నర్సంపేట ఆసుపత్రికి తరళించగా అక్కడ పరిస్థితి విషమించడంతో హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరళించారు. అక్కడ డాక్టర్ పరిశీలించి పరిస్థితి విషమంగా ఉందని తెలపడంతో హైదరాబాద్‌కు తరళించారు. అక్కడ చిన్నారి బాలుడు చికిత్స పొందుతూ మృత్యువాత పడ్డాడు. దీంతో గ్రామంలో మాడుగుల జ్యోతి సైతం ఇదే రోజు మృతిచెందడంతో ఒకే రోజు రెండు ప్రాణాలు పోవడంతో మహేశ్వరం గ్రామంలో విషాదం నెలకొంది.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*నర్సంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త*



నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మాడుగుల కవిత నిరంజన్‌రెడ్డి, తమ్ముడి భార్య మాడుగుల జ్యోతి అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మహేశ్వరం గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# వెనక్కి తగ్గని వీఆర్ఏలు

**- 80 రోజులుగా కొనసాగుతున్న నిరసనలు**

**- స్పష్టమైన హామీలు లభించేంత వరకు తగ్గేది లేదని వెల్లడి**

పరకాల, అక్టోబర్ 12, ప్రభాతవార్త




తమకిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని 80 రోజులుగా వీఆర్ఏలు నిరసనలు చేస్తున్నారు. రోజుకో విధంగా తమ కష్టాలను తెలుపుతూ నిరసన కొనసాగిస్తున్నారు. అయినా వీరికి మాత్రం సానుకూల ప్రకటన రావడం లేదు. వెట్టిచాకిరి చేస్తున్న తమకు న్యాయం చేయాలని ఆందోళన కొనసాగిస్తున్నారు. మూడు ప్రధాన డిమాండ్లతో 80 రోజులుగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూల ప్రకటన రాకపోవడంతో నిరాశ చెందుతున్నారు. స్పష్టమైన హామీ లభించేంతవరకు పోరాటం కొనసాగిస్తామని వీఆర్ఏలు హెచ్చరిస్తున్నారు. పే స్కేలు ఇవ్వాలని, 55 సంవత్సరాలు పైబడిన వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జులై 25 నుండి నిరసన కొనసాగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది చదువుకొని వాల్లు వీఆర్ఏలుగా పనిచేస్తున్నారు. వీరి వయస్సు కూడా ఎక్కువ కావడంతో వారి వారసులకు విధుల్లో చేర్చాలని భావిస్తున్నారు. అందులో భాగంగానే 55 సంవత్సరాలు పైబడిన వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నారు. ప్రభుత్వం నుండి సానుకూల ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చినట్లుగానే తమకు కూడా పే స్కేలు ఇవ్వాలని వీళ్ల డిమాండ్ చేస్తున్నారు. పది రోజుల క్రితం వీఆర్ఏలు సమ్మె విరమించాలని ప్రభుత్వం తరుపున విజ్ఞప్తి వచ్చింది. కానీ స్పష్టమైన హామీ లభించకపోవడంతో వీఆర్ఏలు నిరసనలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం తరుపున ఎలాంటి హామీ వచ్చినా సమ్మె విరమించేందుకు వీఆర్ఏలు సిద్దంగా ఉన్నారు. వీఆర్ఏల నిరసనకు ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇస్తున్నాయి. వీఆర్ఏలది న్యాయమైన డిమాండ్ అని వారికి న్యాయం చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

# మొక్కుబడిగా సాగుతున్న సమావేశాలు

**సమస్యల పరిష్కారంపై కనిపించని శ్రద్ధ**

**నేడు మండల సర్వసభ్య సమావేశం**

పరకాల- ప్రభాతవార్త



ప్రజా సంక్షేమ పథకాల అమలు... సాధించిన ప్రగతి.. చేపట్టాల్సిన పనులు తదితర అంశాలపై మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశాల్లో జవాబుదారీతనం కొరవడుతున్నది. ప్రజా సమస్యల పరిష్కారంపై శ్రద్ధ చూపకుండా తూతూమంత్రంగా నిర్వమిస్తున్నారు. మండల సర్వ సభ్య సమావేశాలకు అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయి నివేదికలతో హాజరు కావాల్సి ఉండగా, పలు శాఖల అధికారులు కింద స్థాయి సిబ్బందిని సమావేశానికి పంపించి అయ్యిందనిపిస్తున్నారు. గత సమావేశానికి విద్యుత్, గ్రంథాలయ, ఎక్సైజ్, మత్స్యశాఖ తదితర శాఖలు ప్రగతి నివేదికలను అందజేయలేదు. ముఖ్యమైన శాఖలు నివేదికలు ఇవ్వకపోవడంతో మండలంలో ఏ అభివృద్ధి పనులు ఎంతమేర జరిగాయనే విషయం తెలియడంలేదు. అలాగే గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకురావాల్సిన సర్పంచులు, ఎంపిటిసిలు, కొందరు సర్వసభ్య సమావేశానికి దుమ్మా కొట్టడం విశేషం. గురువారం నిర్వహించే సమావేశానికైనా అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిదులు హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

**పరకాల, ప్రభాతవార్త**

పరకాల మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం గురువారం 11గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపిడివో ఇంద్రసేనారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను అధికారులుదృష్టికి తీసుకురావాలని, సమస్యలు త్వరితరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టడంజరుగుతుందని తెలిపారు. అలాగేఆయాశాఖల అధికారులకు సంబంధించి పూర్తిస్థాయి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని ఎంపిడివో తెలిపారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి

రాయపర్తి, అక్టోబర్ 12, ప్రభాతవార్త



రాయపర్తి మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమ నాయకులు తక్కళ్లపెల్లి నర్సయ్య అనారోగ్యంతో మరణించగా వారి ప్రార్ధీవ దేహానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను బుదవారం వరంగల్ ఎంపి పసునూరి దయాకర్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్‌రావు పరామర్శించారు. రాయపర్తి టిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ అద్యక్షులు ఎండి.నయీమ్, ఉండటి సతీష్, సర్పంచ్‌లు, చెడుపాక కుమారస్వామి, సూదుల దేవేందర్, కోదాటి దయాకర్, కర్ర రవీందర్‌రెడ్డి, మండల నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి భూక్య గోవింద్‌నాయక్, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ బహిరంగ సభను జయప్రదం చేయాలి

రాయపర్తి, అక్టోబర్ 12, ప్రభాతవార్త



ఈ నెల 14 నుండి 18 వరకు విజయవాడలో నిర్వహించే భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రదర్శన బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొట్ల శ్రీనివాస్ అన్నారు. బుదవారం మండల మహాసభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అయిత దాసుబాబు, తాటికాల శివయ్య, ఐత శ్రీనివాస్, అయిత రాములు, అయిత సునిల్, దేవరాజు, లక్ష్మీ, యాకయ్య, సోమలక్ష్మి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బొంపెల్లి

పర్వతగిరి, అక్టోబర్ 12, ప్రభాతవార్త



కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బోంపెల్లి దేవేందర్‌రావు సుడిగాలి పర్యటనలో భాగంగా కొన్ని రోజుల క్రితం వివిధ కారణాలతో మృతిచెందిన జన్ను అరుణ(మాజీ వార్డు నెంబర్), మాసీని శ్రీనివాస్ మాసాని యాకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి కుటుంబ సభ్యులను మనోధైర్యాన్ని అందించి ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బొక్కల ప్రమోద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉడుతల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఎనుగల్ గ్రామ ప్రధాన కార్యదర్శి మాసాని భాస్కర్, మాసాని బిక్షపతి, శ్రీనివాస్, భాస్కర్, మాదర్, సాంబయ్య, సుధాకర్, మాసాని సుధాకర్, దోసి సంపత్, తోట కుమార్, ధోని కుమార్, తొర్రి రమేష్, తొర్రి రాజు, తొర్రి కుమార్, గడ్డం రవీందర్, సొసైటి డైరెక్టర్ చాంప్లగుండా కొమురయ్య, భూక్య శ్రీను, మల్లె తండా యూత్ అధ్యక్షుడు వీరస్వామి, సిరపోత సంపత్, భాను, వెంకన్న, తీర్పు తండ ఉపసర్పంచ్, బానోతు దేవేందర్, బాదావత్ బాలు, బాదావత్ కిషన్, గ్రామ ఎస్సీ సెల్ మాదాసి శ్రీను, పైండ్ల లక్ష్మణ్, పిట్టల లోకోష్ పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాయపర్తి, అక్టోబర్ 12, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఆర్టీఐ హ్యూమన్ రైట్స్ అడ్వకేట్ సొసైటి స్టేట్ కమిటీ జంగిలి ప్రశాంత్ ఫౌండర్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రిక్రూట్మెంట్ ఇంచార్జి తూముల కీర్తన ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం ఆవిర్భావ సందర్భంగా వేడుకలకు ముఖ్య అతిథిగా ఉమెన్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ మెంబర్ కుసుమ కవిత విచ్చేసి కేక్‌కట్ చేసి మిఠాయి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గాడిపెల్లి నరేష్, అయిత మదుకర్, గారే ప్రవీణ్, మూరుపోజు రజనీకాంత్, ఎస్.సోమేశ్వర్, రామగిరి శ్యామ్, గుగులోతు సుమన్, చెడుపాక అనిల్, నిమ్మల రవి, తోటకూరి రామకృష్ణ, జెరిపోతుల ప్రవీణ్, ఇల్లందుల చందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి

దుగ్గొండి, అక్టోబర్ 12, ప్రభాతవార్త



ఈ వర్షాకాలంలో విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని డాక్టర్ రవీందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో బుధవారం ఆర్‌బిఎస్‌కే ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మృదుల, మార్త, ప్రిన్సిపాల్ దేవేందర్, దివ్య, విజయలక్ష్మి, కోమల, ఉపాధ్యాయులు, సుకుమార్, సోమారాణి, ప్రభాకర్, రాజు, సురేష్, కోటి, కిరణ్, బషీర్, రమేష్, సుభాష్, కర్ణాకర్, దేవేందర్, సంతోష్, సునిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ యువజన అవార్డుకు గుజ్జుల రాజ్‌కుమార్ ఎంపిక

**దుగ్గొండి, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ప్రశాంతి మహిళా సమాఖ్యలో వెలుగు ఏపిఎంగా గుజ్జుల రాజ్‌కుమార్ విధులు నిర్వహిస్తున్నారన్నారు. బుదవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ కోలంపూర్ మలేసియాలో జరిగే ప్రపంచ దౌత్య వేత్తల సదస్సుకు జాతీయ యువజన అవార్డుకు ఎంపికైనట్లు ఆయన అన్నారు. కోలంపూర్ మలేసియాలో జరిగే ప్రపంచ దౌత్య వేత్తల సదస్సులో అవార్డును అందుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గత 25 సంవత్సరాల పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. ఈ అవార్డును అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.



# బీఆర్ స్ఫూర్తితో ప్రజాసమస్యలపై పోరాటం

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాస్‌రావు**

**ఘనంగా బీఆర్ భగవాన్‌దాస్ 18వ వర్ధంతి**



*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

కార్మిక నాయకులు, సీపీఐ సీనియర్ నాయకులు బీఆర్ భగవాన్ దాస్ స్ఫూర్తితో ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు అన్నారు. బుదవారం బీఆర్ భగవాన్ దాస్ 18వ వర్ధంతిని హనుమకొండ అశోక జంక్షన్‌లోని బీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ దాస్ విగ్రహానికి తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం మీడియాతో తక్కళ్లపెల్లి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ బడుగు, బలహీణ వర్గాలు, పేదల కోసం భగవాన్ దాస్ అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. నేడు నిరుద్యోగం, ధరలు పెరిగిపోతూ సామాన్య ప్రజలు అనేక సమాళ్లను ఎదురొ ఒకటున్నారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సవాళ్లను అధిగమించేందుకు బీఆర్ బాటలో నడవాల్సిన అవసరం ఉందన్నారు. కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్ మాట్లాడుతూ పేద ప్రజలకు హక్కులు సాధించి పెట్టేందుకు తన జీవితకాలం పోరాడిన వ్యక్తి భగవాన్‌దాస్ అని అలాంటి నేటి సమాజానికి అవసరమన్నారు. బీఆర్ ఆశయాల మేరకు సీఎం కేసిఆర్ పేలను ధనవంతులుగా చేసేందుకు దళిత బందు, డబుల్ బెడ్రూం ఇండ్లు లాంటి పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. అలాంటి మహనీయుని ఆశయాలను ముందు తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, సిపిఐ రాష్ట్ర నాయకులు టి.వెంక్రటాములు, హన్మకొండ, వరంగల్ జిల్లాల కార్యదర్శులు కర్రె బిక్షపతి, మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, బీకెఎంయు రాష్ట్ర ఉపాధ్యక్షులు మోతె లింగారెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రాజ్ సిద్దార్థ, డాక్టర్ మధుచందర్, కార్పొరేటర్ కిషన్, ఎస్టీయు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీహరి, సిపిఐ జిల్లా నాయకులు శ్రీనివాస్, ఎన్.రాజమౌళి, మద్దెల ఎల్లేష్, మునిగాల బిక్షపతి, రవి, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## యూనివర్శిటి కాంట్రాక్టు అధ్యాపకుల వేతనాలను తక్షణమే పెంచాలి

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 12, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదకొండు విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 1335 మంది కాంట్రాక్టు అధ్యాపకులకు అందరికి వేతనాలు పెంచాలని తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కర్యాదర్శి డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ డిమాండ్‌చేశారు. బుధవారం కేయూలోని ఫార్మసీ డిపార్ట్‌మెంట్‌లో కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం సమావేశంలో శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అందరికి ముప్పై శాతం వేతనాలు పెంచారుకానీ యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులకు వేతనాలు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం సాగదీస్తూ నేటివరకు పెంచలేదని తక్షణమే నలబై ఆరుశాతం వేతనాలు పెంచి ప్రతీ సంవత్సరం ఐదు శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని, అదనపు అర్హత ఉన్నవారికి నెలకు ఐదువేలు ఇవ్వాలని చెఇప్ప డిమాండ్‌చేశారు. త్వరగా పెంచకపోతే అందరు ఆందోళన పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ గడ్డం కృష్ణ, సంగీత్‌కుమార్, సూత, బ్లెస్సీ ప్రియాంక, బ్రహ్మయ్య, మధుకర్‌రావు, సిహెచ్.శ్రీనివాసరావు, భాగ్య, సునీత, సుకన్య, శశిధర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మండలంలో ప్రపంచ ఆహార దినోత్సవం

*శాయంపేట, అక్టోబరు 12, ప్రభాతవార్త:*



ఈరోజుల్లో అన్నం విలువ కొంతమందికే తెలుస్తుంది.. ఎందుకంటే అన్నం తినేవాడికన్నా దానిని పండించేవారికే దాని విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్క నిమిషం చాలు. కానీ ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలామంది దానిని వృదా చేయకూడదని ఆయన అన్నారు. ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆహారదినోత్సవం సందర్భంగా శాయంపేట మండల ఎమ్మార్వో ఆఫీసులో ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా నిర్వహించడంజరిగింది. అనంతరం ఎమ్మార్వో రాజు చేతుల మీదుగా పిల్లలకు నోట్‌బుక్స్, పెన్నులు, బిస్కెట్‌ప్యాకెట్లు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సామల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి అమ్మ భద్రమ్మ, కుసు మల్లయ్య, గుండారవి, రాజకొమురయ్య, అశోక్, నాగరాజు, అల్లావుద్దీన్, ఆర్.బాబురావు, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా దూరవిద్యా డిగ్రీపరీక్షలు

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 12, ప్రభాతవార్త:*



కేయూ దూరవిద్యా డిగ్రీపరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కాలేజీ పరీక్షా కేంద్రాన్ని వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్‌తో కలిసి సందర్శించినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ కూడా వీరి వెంట ఉన్నారు.

## గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించాలి

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



ఈ నెల 16న జరిగే గ్రూప్ వన్-01 ప్రిలిమ్స్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాటు చేయాలని టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ డాక్టర్ బి.జనార్ధన్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. బుదవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, చీఫ్ సూపరెండెంట్‌లు, లైసెన్స్‌లు, అసిస్టెంట్ లైజన్ అధికారులతో గ్రూప్ వన్ ప్రిలీమ్స్ పరీక్ష ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్ వన్ ప్రిలిమ్స్ అభ్యర్థులు తమ హాల్‌టిక్కెట్లను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ టీఎస్‌పీఎస్సీ.గావ్.ఇన్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. అందులోని సూచనలను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్ష అక్టోబర్ 16న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు ఉంటుందని అభ్యర్థులు 2 గంటల ముందే (ఉదయం 8.30) వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. తమ హాల్‌టిక్కెట్‌తో పాటు (ఆదార్/ పాన్‌కార్డు/ ఓటర్‌ఐడి/ ఎంప్లాయ్‌ఐడి/ డ్రైవింగ్ లైసెన్స్/ పాస్ పోర్టు) తీసుకొనిరావాలన్నారు. హాల్‌టిక్కెట్‌పై సంతకం లేని పక్షంలో గెజిటెడ్ అధికారిచే దృవీకరించిన మూడు సాప్ పోర్టు సైజ్ పోటోలను తీసుకురావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు తదితర అధికారులు పాల్గొన్నారు.

## చరిత్రలో శ్రీనివాస్‌కు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 12, ప్రభాతవార్త:*



కేయూ చరిత్ర విభాగంకు చెందిన పరిశోధకుడు తీగల శ్రీనివాస్ డాక్టరేట్ సాధించారు. చరిత్ర విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొ.తాళ్లపల్లి మనోహర్ పర్యవేక్షణలో తెలుగు ప్రాంతంలోని మాదిగలు, మాదిగ ఉపకులాల సంబంధాలు అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ ప్రకటించినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం మండలాపురం గ్రామానిక చెందిన శ్రీనివాస్ మాదిగల సంక్షిప్త చరిత్ర, కల్చరల్ హిస్టరీ ఆఫ్ మాదిగాస్ అనే చీగ్రంథాలకు సహా రచయితగా వ్యవహరించారని, అలాగే పలు సెమినార్లలో పాల్గొని పదికిపైగా పరిశోధన పత్రాలను సమర్పించినట్లు తెలిపారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌కు చరిత్ర విభాగం బోధన, బోధనేతర సిబ్బంది, పలువురు పరిశోధకులు, మిత్రులు అభినందనలు తెలియచేశారు.

## ముఖ్యమంత్రి కేసిఆర్ సుపరిపాలనతో అన్ని వర్గాల అభివృద్ధి

**ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



ముఖ్యమంత్రి కేసిఆర్ సుపరిపాలనలో అన్ని వర్గాల సంక్షేమంతో పాటు మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని రంగాల ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. దేశ చరిత్రలో దళిత సంక్షేమం కోసం పాటుపడ్డ ఏకైక నాయకుడు కేసిఆర్ మాత్రమే అన్నారు. దళితబంధు పథకం ఒకచరిత్ర సృష్టిస్తుందని దేశ రాజకీయాల్లో కేసిఆర్ ఒక సంచనలం సృష్టించనున్నారని కపట ప్రేమ, దొంగ నాటకాలను మునుగోడు ప్రజలు విశ్వసించారన్న నమ్మకం ఉందన్నారు. మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టే నాయకులు మనకు అవసరం లేదన్నారు. కేసిఆర్‌కు అండగా ఉండాల్సిన బాధ్యత మనందరిదని మునుగోడు గెలుపుకు కేసిఆర్‌కు బహుమానంగా ఇద్మాన్నారు.

## చరిత్ర విభాగంలో బానోతు ఉషకు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 12, ప్రభాతవార్త:*



కేయూ చరిత్ర విభాగం పరిశోధకురాలు బానోత్‌ఉషకు యూనివర్శిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. జైన మాన్యుమెట్స్ ఇన్ తెలంగాణ- ఏ స్టడీ అనే అంశంపై డాక్టర్ తక్కళ్లపల్లి దయాకర్‌రావు పర్యవేక్షణలో పరిశోధన పూర్తిచేసి సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి బానోతు ఉషకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు యూనివర్శిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం చీగోవిందరాల గ్రామానికి చెందిన బానోత్ ఉషను పలువురు అధ్యాపకులు, విద్యార్థులు గ్రామస్తులు అభినందించారు.

# నర్సంపేట వార్త

## రైతు ఉత్పత్తి సంఘాలతో రైతన్నలకు ఎంతో మేలు: ఎమ్మెల్యే పెద్ది

**నర్సంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త**



రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా రైతన్నలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో నర్సంపేటలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన వ్యవసాయ మౌళిక సదుపాయల నిధిపై రైతు ఉత్పత్తి సంఘాల(ఎఫ్‌పీవో)లకు అవగాహన సదస్సుకు హాజరైన ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా రైతులు సంఘటితంగా ఏర్పాటైన రాష్ట్రంలో ఎఫ్‌పీవోలు ఎక్కడ ఏర్పరచడమే కాకుండా విజయవంతంగా సంఘాన్ని నడిపిస్తున్నారు. దీనికి అనుసంధానంగా బుదవారం వ్యవసాయ మౌళిక సదుపాయల నిధిపై రైతు ఉత్పత్తి సంఘాలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఈ సంఘాల ద్వారా పంట కోత ఉత్పాదకత పంటలను ఉత్పత్తి రూపంలో మార్చుకొనే విధానంలో భాగంగా ప్రాసెసింగ్ యూనిట్లు, కస్టమ్ హైరింగ్ సెంటర్, గోదాలు, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు డ్రోన్ వంటి నూతన పరికరముల కొరకు రూ. 2కోట్ల వరకు వడ్డీ రాయితీని పొదవచ్చన్నారు. ఈ రైతు ఉత్పత్తి సంఘాలను బలోపేతం అయ్యేలా సంబంధిత అధికారులు చూసుకోవాలన్నారు. ఈ ప్రథకానికి సంబంధిత ఆన్లైన్‌లోనే ప్రతిపాదనలు పంపించి అవి మంజూరు అయ్యే వరకు అన్ని అన్లైన్ ప్ర క్రియలోనే చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖాధికారి ఉషాదయాల్, ఏడీఏ అవినాష్‌వర్మ, ఏడీఏ ఎఫ్‌టీసీ నరేష్, నాబార్డ్ ప్రతినిధి రవి, బాలవికాస సంస్థ అధినేత శౌరెడ్డి, ఏవోలు, ఏఈవోలు రైతు ఉత్పత్తి దారుల సంఘాలు బోర్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీనామా చేసిన నాయకులను మళ్లీ పోటీచేయకుండా చూడాలి

**నల్లబెల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త**



ప్రజాస్వామ్య బద్దంగా చట్ట సభల్లోకి ఎన్నోకోబడ్డ ప్రజాప్రతినిధులు వారి కాలపరిమితి ఐదు సంవత్సరాలు అని రాజ్యాంగం చెబుతుంటే దానికి విరుద్ధంగా కొంత మంది ప్రజాప్రతినిధులు వ్యక్తిగత స్వలాభాల కోసం, ప్రాబల్యం పెంచుకునేందుకు అర్ధాంతరంగా రాజీనామా చేస్తున్నారని అలాంటి ప్రజాప్రతినిధులను ఎన్నికల సంఘం మరోసారి పోటీలో పాల్గొనకుండా నిషేదించాలని అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్, తెలంగాణ దళిత విద్యావంతుల జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో కొంత మంది ఎమ్మెల్యేలు, ఎంపిలు తమ వ్యక్తిగత స్వలాభాల కోసం రాజీనామాలు చేసి ఉప ఎన్నికలు జరిగేలా పాల్పడుతూ ప్రభుత్వ ఖజానాకు గడికొడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ఉదాహరణే నల్గొండ జిల్లా మునుగోడులో జరిగే ఉప ఎన్నికలు అని వారు గుర్తు చేశారు. మునుగోడు ఎన్నికల్లో రాజీనామా చేసిన రాజగోపాల్‌రెడ్డిని ఎన్నికల్లో పోటి చేయకుండా అనర్హత వేటు వేయాలని వారు ఎన్నికల సంఘాన్ని కోరారు.

## నగదు బదిలీ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలి

### జిఎంపిఎస్. సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధూకర్

**నర్సంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

గొల్ల కురుమలకు గొర్రెల పంపిణిలో భాగంగా రాష్ట్రమంతటా నగదు బదిలీ పథకాన్ని ప్రారంభించాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం నర్సంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జడ్పిటిసి జయగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి మధుకర్ మాట్లాడుతూ గొర్రెలు మేకల పెంపకం దారుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం జీఎంపిఎస్ అని అన్నారు. గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రెండు సంవత్సరాలు నిర్విరామ పోరాటం వల్లనే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి నగదు బదిలీకి ఒప్పుకుందని అన్నారు. ఈ నగదు బదిలీ పథకాన్ని ఒక్క మునుగోడుకే




పరిమితం చేయకుండా రాష్ట్ర మంతట అమలు చేయాలని అన్నారు. గొల్ల కురుమల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకం కాస్తా పక్కదారి పట్టకుండా నగదు బదిలీకి ఒప్పుకున్న ప్రశుత్వం లబ్ధిదారులకు వ్యక్తిగత ఖాతాలను ఫ్రీజ్ చేసి గొర్రెల కాపరులను ఆందోళనలకు గురిచేయడం సరికాదని ఈ నగదు బదిలీ వల్ల గొల్ల కురుమల మాత్రమే అభివృద్ధి చెందేలా లబ్ధిదారుల వ్యక్తిగత అకౌంట్ల నుండి లబ్ధిదారుడేలా డబ్బులు డ్రా చేసుకునే అవకాశం కల్పించకపోతే మొదటి విడుతలో జరిగే అవకతవకలే ఇప్పుడు జరిగే ప్రమాధాలు లేకపోలేదని ఆయన అన్నారు. గొర్రెల పంపిణి పథకం ఎన్నికల కోసమే కాకుండా గొల్ల కురుమల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుండె లింగుస్వామి, నర్సంపేట మండలాధ్యక్షులు బాషబోయిన శ్రీను, మండల కార్యదర్శి జక్కుల మల్లేష్, నిమ్మల శ్రీను, ఉన్న అనబోయిన సుమన్, మేకల రాములు, ఆలి రవి, పండుగ అవోక్, బాషబోయిన ఐలయ్య, కుక్కల మల్లేష్, బాషబోయిన సుధాకర్, బూషణ కోటి, మిర్యాల కృష్ణ, ఎల్లబోయిన అనిల్, పండుగ రవి, మిరియాల మహేందర్ పాల్గొన్నారు.

## ఆహార భద్రత చట్టం ప్రయోజనాలు అందరికీ చేరాలి

**నెక్కొండ, అక్టోబర్ 12, ప్రభాతవార్త**



జాతీయ ఆహార భద్రత చట్టం 2013 ప్రయోజనాలు అందరికీ చేరేలా సమిష్టిగా కృషి చేయాలని డిప్యూటి తహశీల్దార్ రాజ్‌కుమార్, విజిలెన్స్ కమిటీ మెంబర్ బూరుగుపల్లి శ్రావణ్‌కుమార్‌లు ఉన్నారు. నెక్కొండ తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకొని స్టేట్ ఫుడ్ కమీషన్ ఆదేశాల మేరకు సమావేశాన్ని నిర్వహించారు. డీటి రాజ్‌కుమార్, అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు, వినియోగదారుల మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆహారభద్రత చట్టం వివిధ దశల్లో పకడ్బంధీగా అమలయ్యేలా కృషి జరగాల్సి ఉందన్నారు. సంక్షేమపథకాల ఫలాలు లబ్ధిదారులందరికీ పారదర్శకంగా చేరేలా డీలర్లు సహకరించాలని కోరారు. కరోనా విపత్కర పరిస్థితుల అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పోషన్ అభియాన్ పథకము ద్వారా మధ్యాహ్న భోజనం, కేటిఆర్ కిట్ పంపిణి తదితర లబ్ధిదారులకు చేరేలా ఏర్పాట్లు ఉన్నాయని, లోపాలు, జరిగితే చర్యలు తప్పవని అన్నారు. ఈ నెల 16న ప్రపంచ ఆహార దినోత్సవం పురస్కరించుకొని స్టేట్ ఫుడ్ కమీషన్ ఈ నెల 11 నుండి 15 వరకు పలు కార్యక్రమాలు రాష్ట్రం ప్రభుత్వం నిర్వహిస్తున్నదన్నారు. మండలస్థాయిలో 11, 12 తేదిలలో జిల్లా స్థాయిలో 13న రాష్ట్ర ఫుడ్ కమీషన్లు, 15న ఈ ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు. దీనిలో ఐసిడిఎస్, సివిల్ సప్లైస్, వినియోగదారుల మండలి ప్రతినిధులు, విజిలెన్స్ కమిటీ సభ్యులు, వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు పాల్గొని సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు గోరంట్ల వెంకటనారాయణ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఉద్యోగులు, రేషన్ డీలర్లు, భాగ్యనాయక్, జల్లి బుచ్చయ్య, వెంకటనారాయణ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వల్ల ప్రమాదాలపై అవగాహన కల్పించాలి

**చెన్నారావుపేట, ప్రభాతవార్త**



ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే ప్రమాదకరమైన వ్యాధుల పట్ల వైద్యసిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారిని ఉషారాణి అన్నారు. క్లీన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది బుదవారం ప్లాస్టిక్ కవర్లు, బాటిల్లు ఇతర చెత్తాచెదారాన్ని సేకరించారు. అలాగే ఆరోగ్య ఉపకేంద్రాల్లో సిబ్బంది ఈ కార్యక్రమాన్ని అమలు చేశారు. కాగా మానసిక వైద్య నిపుణులు పలు ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించి మానసిక రోగులను పరీక్షించి తగు సలహాలు సూచనలు అందించారు. అనంతరం వైద్యాధికారిని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రామ్‌నాయక్, హెల్త్ సూపర్‌వైజర్ హైమలత, స్టాఫ్ నర్సు స్వరూపారాణి, వైద్య సిబ్బంది శివాజి,వెంకటరెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలి: ఎస్ఐ

**నెక్కొండ, అక్టోబర్ 12, ప్రభాతవార్త**




బాలికల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎస్ఐ సీమా పర్వీన్ అన్నారు. నెక్కొండ జడ్పిఎస్ఎస్‌లో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సొసైటి వారి సహకారంతో శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ఐ మాట్లాడుతూ శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా నన్ను ఆహ్వానించినందుకు సంతోషంగా ఉందని చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవమరించాలని వారితో తప్పకుండా కొంత సమయం కేటాయించి వారి మంచి చెడులు తెలుసుకోవాలని అవసరం ఉందని అన్నారు. బాలికలపై ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉచిత టోన్ ఫ్రీ నెంబర్స్ పోలీస్ డిపార్ట్మెంట్ అయితే 100, చైల్డ్ రైట్ ప్రొటెక్షన్ 1098 నంబర్‌కి ఫోన్ చేసి తక్షణమే తగిన రక్షణ పొందవచ్చు అన్నారు. ఇంకా చూసుకుంటే ప్రత్యేకంగా బాలికల, మహిళల రక్షణ నిమిత్తం 2014లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ కూడా ఎన్నో రకాల సేవలు నేటి వమిళా లోకానికి అందుతున్నాయన్నారు. బాల్యవివాహాలు నిరోదించడం, బాలలపై లైంగిక వేదింపులు, గర్భస్థ శిశు లింగనిర్ధారణ వంటిపై శిక్షణలను గురించి సమస్యలు ఎదురైనప్పుడు 100, 1098ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు, ఉపాధ్యాయులు వాణి, పూర్ణిమ, రజనీ, సమాజికవేత్త మనుబోతుల మల్లయ్య, యువజన సంఘ నాయకులు మైదం రాజు, మాదారపు వినోద్, విజేందర్ విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతక్కకు శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ వేముల

**నర్సంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

గొత్తికోయ, గోండుల జీవన విధానంపై పరిశోధన చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందిన జాతీయ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు శాసన సభ్యురాలు డా. దనుసరి అనసూయ సీతక్కను కౌన్సిలర్ వేముల సాంబయ్యగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## బాధిత కుటుంబానికి చెక్కు పంపిణి

**చెన్నారావుపేట, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో బాధిత కుటుంబానికి నాయకులు బుధవారం గ్రామానికి చెందిన వరంగంటి కుమారస్వామి కూతురు శృతి ఇటీవలే అనారోగ్యానికి గురైంది. ఈ మేరకు వారు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం నుండి మంజూరి అయిన చెక్కును వైస్ ఎంపిపి, టిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి.రపి చేతుల మీదుగా అందించారు. జున్నుతుల రాంరెడ్డి, సాంబయ్య, మహేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాంబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తున్న కేసీఆర్

### ములుగు జడ్పీటీసీ సకినాల భవాని

ములుగు, అక్టోబర్ 12, (ప్రభాతవార్త) : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తున్నారని ములుగు జడ్పీటీసీ సకినాల భవాని అన్నారు. గోవింద్ నాయక్‌కు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి ఇవ్వగా ఆమె బుధవారం ములుగులో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం సైతం తెలంగాణ ఉద్యమం కోసం త్యాగం చేశారని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఉమ్మడి జిల్లాలో క్రియాశీలకంగా పాల్గొని తనదైన ముద్ర వేసుకున్నారని ఆమె పేర్కొన్నారు. కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ టీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని, ఆయన కష్టం గుర్తించిన సిఎం కేసీఆర్ గోవింద్ నాయక్‌కు గ్రంథాలయ చైర్మన్ పదవిని ఇచ్చారని ఆమె అన్నారు. గోవింద్ నాయక్ సేవలను గుర్తించిన సిఎం కేసీఆర్‌కు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, జిల్లా ఇంచార్జీ మంత్రి సత్యవతి రాథోడ్‌కు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు, ఎంపీ మాలోతు కవితకు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్‌కు జడ్పీటీసీ భవాని కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఇదే సందర్భంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఎంపీటీసీల ఫోరం విజయ రాం నాయక్, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి మోహన్, వెంకటాపూర్ మాజీ ఎంపీటీసీ బాషబోయిన పోశాలు జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా ఎంపికైనా గోవింద్ నాయక్‌ను శాలువాలు కప్పి సత్కరించారు.



## ఆయిల్ ఫాం తోటలను సాగుచేయాలి

### ములుగు ఆత్మ చైర్మన్ చందా చక్రపాణి

ములుగు, అక్టోబర్ 12, (ప్రభాతవార్త) : ములుగు జిల్లాలో ఆయిల్ ఫాం తోటల సాగుకు రైతులు ముందుకు రావాలని ములుగు ఆత్మ చైర్మన్ చందా చక్రపాణి అన్నారు. ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామానికి చెందిన ఆయన ప్రభాతవార్తతో రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేసే దిశలో బుధవారం పలు అంశాలపై మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటలైన ఆయిల్ ఫాం సాగును చేసేందుకు రైతులను ప్రోత్సహిస్తుందని ఆయన తెలిపారు. ఆయిల్ ఫాం తోటలను ఒక్కసారి వేస్తే 30 సంవత్సరాల వరకు తక్కువ ఖర్చుతో అధిక లాభాలను పొందవచ్చునని ఆయన సూచించారు. ఆయిల్ ఫాం తోటల సాగులో పెట్టు బడి, శ్రమ తక్కువని, ఎరువుల వాడకం కూడా తక్కువని ఆయన పేర్కొన్నారు. ఆయిల్ ఫాం మన దేశంలో ఆయిల్ కొరత ఉండటంతో విదేశాల నుండి అదిక ధర వెచ్చించి దిగుమతి చేసుకుంటు న్నామని తెలిపారు. రైతులకు మేలు చేసే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పాం ఆయిల్ తోటలను సాగుచేయాలని రైతులకు సబ్సిడీపై ఈ తోటల సాగును ప్రోత్సహిస్తున్నారని ఆయన వివరించారు. ఆయిల్ ఫాం తోటల సాగుపై రైతులు అవగాహన కల్పించుకోవాలని చక్రపాణి కోరారు.



## కార్యకర్తల బాగు కోసమే సభ్యత్వ బీమా

### రూ.4 లక్షల చెక్కుల పంపిణీ

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్

ములుగు, అక్టోబర్ 12, (ప్రభాతవార్త) : బిఆర్ఎస్ కార్యకర్తల సంక్షేమం కోసమే సభ్యత్వ బీమా అని ఆ పార్టీ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయం ఆవరణలో బుధవారం టిఆర్ఎస్‌లో క్రియాశీలకంగా పనిచేసి ప్రమాదవశాత్తు మృతి చెందిన ములుగు పట్టణానికి చెందిన జక్కుల రాజయ్య, కన్నాయిగూడెం గ్రామానికి చెందిన జంగిలి ప్రమీల సభ్యులకు గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌తో కలిసి రూ. 4 లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సకినాల భవాని, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, నాయకులు బైకాని సాగర్, బల్గూరి నవీన్, మాదం సాగర్, ముదతనపల్లి మోహన్, రాజా హుస్సేన్, గడ్డమీది భాస్కర్, బైకాని ఓదెలు, వేల్పూరి సత్యనారాయణ, మేడారం ట్రస్టు డైరెక్టర్ ఆదిరెడ్డి పాల్గొన్నారు.



## పదవీ బాధ్యతలు చేపట్టిన గ్రంథాలయ చైర్మన్

### గ్రంథాలయాల పటిష్టతకు పాడుపడుతా

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

ములుగు, అక్టోబర్ 12, (ప్రభాతవార్త) : ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ ములుగు జిల్లా గ్రంథాలయంలో బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయాల పటిష్టతకు పాటుపడుతానని తెలిపారు. ములుగు జిల్లా పూర్తిగా గిరిజన జిల్లాని ఈ జిల్లాలో ఎక్కువగా నిరుపేదలు ఉన్నారని వారికి విద్యను అందించడం, అక్షరాస్యతను పెంపొందించడం లక్ష్యంగా పనిచేస్తానని ఈ సందర్భంగా గోవింద్ నాయక్ తెలిపారు. తనను జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమించినందుకు కేసిఆర్‌కు, కేటిఆర్‌కు మంత్రులు సత్యవతి రాథోడ్‌కు, ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లకు, ములుగు జడ్పీ చైర్మన్‌కు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలకు, కార్పోరేషన్ చైర్మన్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు



## వ్యక్తిగత శుభ్రతతోనే వ్యాదులు దూరం

### డాక్టర్ రాజమౌళి

వెంకటాపురం(నూగూరు),అక్టోబర్12,(ప్రభాతవార్త): మండల పరిధిలోని వీరభద్రవరం గ్రామంలో బుధవారం నాడు వెంకటాపురం వైద్యశాల అద్వర్యంలో వైద్యశిబిరం ఏరా ్పటు చేశారు .గ్రామానికి చెందిన పలువురి రోగులకు వ్యాదినిర్దారణ పరీక్షలు నిర్వహి ంచారు జర్వరపీడితుల రక్త నమూనాలు సేకరించారు ఈసందర్భంగా డాక్టర్ రాజమౌళి మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు సంభవించే సమయం అయినందున తగిన జగ్రత్తలు తీసుకోవాలని రాత్రివేళల్లో దోమతెరలు ఉపయోగించాలని వ్యక్తిగత శుభ్రతతోనే వ్యాదులను అరికట్టవచ్చు అని అన్నారు ఈవైద్యశిబిరంలో మొత్తం 61మందికి పరీక్షలు నిర్వహించారు ఈకార్యక్రమంలో ఏఎన్ఎం మంజు,హెచ్‌వి రామలక్ష్మీ,ఆశాలు సరోజిని,సత్యవతి,సర్పంచ్ సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ఫారెస్టు రైట్ కమిటీ ద్వారానే సర్వే నిర్వహించాలి

### సిపియం జిల్లా నాయకులు గ్యానం వాసు

వెంకటాపురం(నూగూరు),అక్టోబర్12,(ప్రభాతవార్త): మండల కేంద్రంలో సిపియం పార్టీ అద్వర్యంలో పోడుసాగుదారుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా సిపియం జిల్లా నాయకులు



గ్యానం వాసు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం పోడుసాగుదారులకు పట్టాలు ఇస్తాము అని చెప్పి సర్వేలు నిర్వహిస్తుంది అని ఈసర్వేలను ఫారెస్టు రైట్ కమిటీ (ఎఫ్ఆర్‌సి)ల ద్వారానే సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు మండల వ్యాప్తంగా చాలా గ్రామాల్లో పోడుభూములు ఉన్నాయి అని సాగులో ఉన్నా ప్రతి గిరిజనుడికి సాగు పట్టాలు ఇవ్వాలి అని సర్వే సక్రమంగా నిర్వహించకపోతే ప్రభుత్వకార్యలయాలు ముట్టడి చేస్తాం అని హెచ్చరించారు ఈకార్యక్రమంలో మండలకార్యదర్శి కుమ్మరి శ్రీను,నాయకులు కట్ల నర్సింహారి,మడకం గోపి,కుర్సం ముత్తయ్య,రమేష్ ,సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు గడియారం అందజేసిన మార్గదర్శి

వెంకటాపూర్, అక్టోబర్ 12, (ప్రభాతవార్త) : మార్గదర్శి చిట్ ఫండ్స్ వెంకటాపూర్ మండల ప్రజా పరిషత్ పాఠశాలకు



గడియారాన్ని అందజేశారు. చిట్ ఫండ్ ఎక్సిక్యూటివ్ రంజిత్ రెడ్డి తన ప్రతినిధి ద్వారా బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రంకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపల్లి జమున పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంపై అవగాహన

బచ్చన్నపేట, అక్టోబరు 12, (ప్రభాతవార్త): జిల్లా కలెక్టర్ , జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ ఆదేశాల మేరకు బుధవారం బచ్చన్నపేట మండలం నక్కవాని గూడెం గ్రామంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత మరుగుదొడ్ల వాడకం, విషజ్వరాలు రాకుండా మనం తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆట, పాటలతో ప్రజలకు అర్థమయ్యేలా వివరించడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఎలురు మాధవి, గ్రామస్థులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# సార్లు మా గోస చూడండి...!





**ఐనవోలు, అక్టోబర్12, ప్రభాతవార్త**

ఆరుగాలం కష్టించి చేతికందిన చేను కోతుల పాలై రైతులకు తీవ్ర నష్టం జరిగింది. వివరాల్లోకి వెళితే మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలో కోతుల బెడదతో మొక్కజొన్న, పత్తి పంటలు నాశనమై తీవ్రంగా నష్టపోయినట్లు రైతులు వాపోయారు. పెట్టుబడి కోసం అప్పులు చేసి మరి సాగు చేసిన పంట చేతికందే క్రమంలో కోతుల మూలంగా తమ ఆశలు అడియాశలైయ్యాయని కంటతడి పెడుతున్నారు. ఒక్కసారిగా పంట చేనులపై కోతుల గుంపు పడడంతో భయభ్రాంతులకు గురై అదుపు చేయలేకపోతున్నామని తమ గోడును వెలిబుచ్చారు. రైతులందరూ కలిసి కోతుల గుంపును గుట్టల మీదకి, ఇతర గ్రామాలకు తరలించిన మళ్లీ వస్తున్నాయని వాటి కారణంగా బయట పనికికూడా వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వెన్నుముక రైతన్న...దేశానికి అన్నం పెట్టే రైతన్న ఇలా అనడం ఇనడం సర్వసాదారణం. రైతన్నకు పంట నష్టం వాటిల్లితే ఆదుకునే పరిస్థితి లేకపోవడం దురదృష్టకరం. రైతు శ్రేయస్సే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ రైతులుఆరుగాలం కష్టించిన పంట చేతికందే క్రమంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నాశనమైతే సంబంధిత అధికారులతో అంచనా వేసి ఇస్తున్న నష్టపరిహారం కోతుల కారణంగా నష్టపోయిన రైతులకు కూడా వర్తింపజేయాలని వారు కోరుతున్నారు. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో పంట నష్టపరిహారం ఇవ్వకపోవడం వల్ల కూడా తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు తమ ఆవేదన వెలిబుచ్చారు. అలాగే మండల పరిధిలోని ప్రతి గ్రామంలో కోతుల బెడదతో భయభ్రాంతులకు గురైతున్నామని ప్రజలు, రైతులు వాపోతున్నారు. దీనిపై ఫారెస్టు అధికారులు స్పందించి కోతులను కట్టడి చేసి అడవి ప్రాంతానికి తరలించాలని రైతులు వేడుకుంటున్నారు.

## రామప్పను సందర్శించిన బిసి కమీషన్ చైర్మన్

**వెంకటాపూర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :**



యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని బిసి కమీషన్ చైర్మన్ వకుళాభరణం క్రిష్ణ మోహన్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంలు బుధవారం సందర్శించారు. ఆలయ పూజారులు స్వాగతం పలికి రామలింగేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం గైడ్ గోరంట్ల విజయ్ రామప్ప ఆలయం ప్రాశస్త్యం గురించి వివరించారు. వారి వెంట బిసి కమీషన్ సభ్యులు సిహెచ్. ఉపేందర్, పటేల్ నూలి, కే. కిషొర్ గౌడ్, వెంకటాపూర్ తహసీల్దార్ మంజుల, ఎస్సై లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## చేపల పెంపకం విధానం తెలిపిన శాస్త్రవేత్తలు



**ములుగు, అక్టోబర్ 12, ప్రభాతవార్త :**

కన్నాయిగూడెం గ్రామంతో పాటు, జిల్లాలోని పంచాయతీ చెరువులను కేంద్ర ఆదిపతి డా. ఎన్. రాజన్న ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం బుధవారం పరిశీలించారు. కన్నాయిగూడెం చెరువులో చేపలకు సోకిన వ్యాధిని ఎర్రపుండ్ల వ్యాధిగా నిర్ధారించారు. నీటి యాజమాన్యం సరిగా లేనప్పుడు ఈ వ్యాధి సోకుతుందని, దీనిని ఆంటి బయాటిక్స్ ని వాడి నివారించవచ్చునని తెలిపారు. ఈ ప్రథమ దశలో ఉన్నప్పుడు గుర్తిస్తే సెకండరీ జబ్బులు రాకుండా ఉంటాయని అన్నారు. వ్యాధి సోకినందున నివారణకు మందులు ఇవ్వడం జరిగిందని అన్నారు. అలాగే చెరువులను పరిశీలించి చేపలు పెంచే విధానాన్ని పరిశీలించారు. సహజ సిద్ధ చెరువుల యాజమాన్యం, చెపల పెంపకం అధిక దిగుబడికి సహజ సిద్ధ మేత తయారీ విధానం, పసరు గ్రౌండ్స్ ఏరా ్పటుకు కావాల్సిన జీవ ఎరువులను వాడుకునే విధానాన్ని మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ ఎం. శ్యాం ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్. రాజన్న, డాక్టర్ బి. రవీందర్ పాల్గొన్నారు.

## కష్టపడి చదవాలి
## తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

**జిల్లా విద్యాశాఖాధికారి ఎండి. అబ్దుల్ హై**

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:**

విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎండి. అబ్దుల్ హై అన్నారు. బుధవారం మండలంలోని కంబాలపల్లిలో ప్రభుత్వోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువు జీవితాన్ని మార్చేస్తుందని ఆ దిశగా ప్రతి విద్యార్థి ప్రయాణించాలని కోరారు. ఉపాధ్యాయులు ఆర్. శ్రీధర్ రెడ్డి చొరవతో నూకల కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం కుమారు నూకల మహేందర్ రెడ్డి 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ధనుష్, నవ్య, స్వాతి, మహేష్‌లకు నగదు పురస్కారం, ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, విద్యాశాఖాధికారులు మందుల శ్రీరాములు, విద్యా కమిటీ చైర్మన్ చిరంజీవి, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, వెంక ట్రామ నర్సయ్య, గురునాధరావు, నరేష్ కుమార్, ఉప్పలయ్య, తిరుపతి, శోభారాణి, సతీష్ కుమార్, సోమేశ్వర్, సంజీవ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## బాలల హక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలి

**బాలల పరిరక్షణ అధికారి జి.రాజకొమురయ్య**



**రేగొండ, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని మడత్తపల్లి గ్రామంలో సర్పంచ్ కుసుంబ రంజిత్ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ, బాలల సమస్యల పరిష్కారానికి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో వివిధ విభాగాలకు చెందిన 16మంది సభ్యులతో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. బాలల సంరక్షణే ధ్యేయంగా కమిటీలు పని చేస్తాయని, కమిటీ చైర్మన్‌గా స్థానిక సర్పంచ్ కుసుంబ రంజిత్ కుమార్, కార్యదర్శిగా పంచాయతీ కార్యదర్శి సునీల్, కన్వీనర్‌లుగా అంగన్‌వాడీ టీచర్లు రజిత, స్వప్న వ్యవహరించనున్నట్లు రాజ్ కుమార్ తెలిపారు. ఎవరైనా బాలల హక్కులకు భంగం కలిగించినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, పిల్లలకు ఏమైనా సమస్యలు ఎదురైతే 1098టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భద్రయ్య, డిసిపియు సోషల్ వర్కర్ ఎం.శైలజ, ఔట్ రీచ్ వర్కర్ పి.సోషల్ కుమార్, విపిఓ ఎం.రాజయ్య, చైల్డ్‌లైన్ టీం మెంబర్ భాస్కర్, రామ్‌చరణ్, ఏఎన్ఎం రమాదేవి, పాఠశాల యజమాన్య కమిటీ కోటి, ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న గ్రూప్ I పరీక్షలు

### సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

**జిల్లా కలెక్టర్ కె. శశాంక**

**మహబూబాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఈ నెల 16న నిర్వహించబోయే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గ్రూప్ 1 పరీక్షా నిర్వాహకులతో జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రూప్ 1 పరీక్షలు ఉదయం 10: 30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఉంటుందని, జిల్లాలో 4058 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 15 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక ఛీఫ్ సూపరింటెండెంట్, అధికారులు, ఇన్విజిలేటర్లు, సిట్టింగ్ స్క్వాడ్‌లు నియమించడం జరుగుతుందన్నారు. అట్లే పరీక్షా కేంద్రం వద్ద విద్యుత్ శాఖ, వైద్యశాఖ, ఆర్టీసీ శాఖ సమాయత్తం చేయడం జరుగుతుందని ఈ పరీక్షా కేంద్రానికి హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 8:30 నుండి పరీక్షా కేంద్రాలకు అనుమతించబడతారని 10:00 లోపు గేట్లు మూసివేయబడతాయన్నారు. కావున అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలన్నారు. పరీక్షా కేంద్రం ప్రవేశ మార్గం వద్ద అభ్యర్థులను బయోమెట్రిక్ విధానం అమలు చేయబడుతుంది. పరీక్షా కేంద్రం వద్ద మరియు పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అములులో ఉంటుందని, పటిష్టమైన ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.



## ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

**పెద్దవంగర, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

నిలబడితే తాకే ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగలను చూసి రైతులు, ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏండ్లకింద విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసిన వాటికి నిరంతర పర్యవేక్షణ కరువైంది. దీంతో కరెంట్ షాక్ ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని స్థానిక రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన చేస్తాం, చూస్తాం అనే సమాధనాలు తప్ప మిడిల్ పోల్ వేయడానికి ముందుకు రావడం లేదు. బిల్లుల వసూలుపై ఉన్నా శ్రద్ధ సమస్యలను పరిష్కారించడంలో చొరవ చూపడంలేదని రైతులు మండిపడుతున్నారు. రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లాలంటే జంకుతున్నారు. ఈ సమస్యపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మండలంలోని రామచంద్రుతండా గ్రామంలో రైతుల పంట పోలాలలో కొన్ని నెలలుగా దాదాపుగా 12 స్తంబల వరకు విద్యుత్ తీగలు నిలబడితే తాకే ఎత్తులో వేలాడుతున్నాయి. రైతులు విద్యుత్ తీగలతో ఇబ్బంది పడుతూ పంటను ఎటువంటి సాగు చేయలేక పోతున్నమని వాపోతున్నారు. వ్యవసామ పోలంలో నిలబడితే తాకే ఎత్తులో వ్రేలాడుతున్న విద్యుత్తు



అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని రైతులు పేర్కొన్నారు.

# పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేసిన భద్రకాళి లయన్స్ క్లబ్

పోచమ్మమైదానం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

నేటి బాలలే రేపటి పౌరులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు వారి ఆర్థిక ఇబ్బందులతోస్కూల్ బ్యాగ్‌లు, నోట్ బుక్స్ కొనలేని పరిస్థితి నెలకొని ఉన్న పేద పిల్లలకు మానవత్వంతో భద్రకాళి లయన్స్ క్లబ్ 320ఎఫ్ అధ్యక్షులు, ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాళ్లపెల్లి ప్రకాష్ గౌడ్, ఆధ్వర్యంలో లయన్ చీర్ల మల్లారెడ్డి ఆర్థిక సహకారంతో పేద విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులను అక్కున చేర్చుకుని వారికి స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ప్రతాప్ నగర్, కరీమాబాద్, హన్మకొండ, మట్టేవాడ ఉన్నత పాఠశాలలోని సుమారు 100 మంది విద్యార్థిని విద్యార్థులకు హన్మకొండ భద్రకాళి క్లబ్ వరంగల్ జిల్లా గవర్నర్ కన్నా పరుశురాములు చేతుల మీదుగా పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంత



సంపాదించామన్నది ముఖ్యం కాదని ఎంతమందికి సహాయం అందించామన్నదే ముఖ్యమని అలాగే గతంలో లాగే పేద విద్యార్థులకు ఆర్థికంగాను సహకరిస్తూ ముఖ్యంగా వారికి చదువుకు అవసరమైన వస్తువులను అందిస్తున్నాని ముఖ్యంగా భవిష్యత్తులో మీరుకూడా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగే పేద విద్యార్థులకు ఇదే విధంగా సహాయం అందించాలని వారు సూచించారు. అనంతరం ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులకు ఉచిత భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీటీఏ వరంగల్ అధ్యక్షులు దుర్గం రవి, జీటీఏ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గుజ్జా వెంకటేశం, డీసీటీ అల్లాడి ప్రభాకర్, అడ్మిన్ చంద్రగిరి ప్రసాద్, రీజియన్ చైర్మన్ ప్రమోద్ కుమార్, జోన్ చైర్మన్ హన్మంతు, లయన్స్ క్లబ్ జోనల్ భద్రకాళి క్లబ్ 320ఎఫ్ కోశాధికారి కే. భిక్షపతి, డీసీ, పీఎస్టీ హనరింగ్ చైర్మన్ పుట్ట హరి కిషన్ రెడ్డి, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్‌హెచ్‌జి మహిళలకే పారిశ్రామిక రంగాల్లో చేయూత

**రానున్న రోజుల్లో మహిళా వ్యాపారవేత్తలకే ప్రోత్సహకాలు**

**హైదరాబాద్‌లో బ్యాంక్ కో-ఆర్డినేటర్లకు సెర్ఫ్ అధికారుల సమన్వయ సమావేశం**

**రాష్ట్రస్థాయి సమావేశంలో పాల్గొన్న ఇల్లంద ఎంటర్ప్రైనర్ కొంగ రజిత**

**రజితను అభినందించిన సెర్ఫ్ డైరెక్టర్లు,బ్యాంకు అధికారులు**



వర్ధన్నపేట,అక్టోబర్12,ప్రభాతవార్త

మహిళా స్వయం సహాయక సంఘాలలో రుణాలు పొంది వ్యాపార రంగాల్లో రాణించాలనే ఆసక్తి గల మహిళలకే పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి పర్చుటకు తగిన ప్రోతా ్సహకాలను అందించడానికి ప్రభుత్వం తగిన ప్రణాళికలు రూపొందిస్తుందని డిఆర్డిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ ఇల్లంద మణికంఠ స్వయం సహాయక సంఘం సభ్యురాలు కొంగ రజిత తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో సెర్ప్ సీఈవో సందీప్ సుల్తానియా ఆధ్వర్యంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ,రాష్ట్ర డైరెక్టర్లు బ్యాంకు కో-ఆర్డినేటర్లకు నిర్వహించిన సమన్వయ సమావేశానికి వరంగల్ జిల్లా నుండి వారు పాల్గొన్నట్లు తెలిపారు. జిల్లా నుండి బెస్ట్ ఎంటర్ప్రైనర్గా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన కొంగ రజిత సరస్వతీ గ్రామైక్య సంఘం మణికంఠ మహిళా సంఘం సభ్యురాలుగా సంఘంలో చేరి దశల వారీగా పొందిన రుణాలతో చేపట్టిన సుస్థిర వ్యాపారాలను నిలదొక్కుకునే విధివిధానాలను అధికారులకు వివరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మహిళా స్వయం సహాయక సంఘాల్లో చిరు వ్యాపారాలను ఏర్పాటు చేసుకున్న మహిళాలకే వాటిని అభివృద్ధి పరు ్చటకు పెద్ద మొత్తాల్లో రుణాలను అందించి తగిన ప్రోత్సా హకాలను ఇవ్వనున్నట్లు తెలిపారన్నారు. సమావేశంలో డిఆర్డిఏ ఏపిడి గొట్టె శ్రీనివాస్, నాన్ ఫామ్ డిపిఎం భవాని, కొంగ రజితలను డైరెక్టర్లు నరసింహారెడ్డి ,ప్రోగ్రాం మేనేజర్లు శ్రవణ్‌కుమార్ వివిధ అధికారులు అభినందించారు.

# దివ్య కాశీ భవ్య కాశీ చారిత్రాత్మకం

**భారత దేశ సాంస్కృతిక వారసత్వనికి పున:స్థాపన**

**దేశాన్ని విశ్వగురువుగా గుర్తింపు తీసుకురావడం గర్వకారణం**

**వరంగల్ తూర్పు బీజేపి ఇంచార్జి కుసుమ సతీష్ బాబు**

వరంగల్ ప్రభాతవార్త:

భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దివ్య కాశీ భవ్య కాశి నిర్ణయం చారిత్రాత్మకం అని వరంగల్ తూర్పు బీజేపి ఇంచార్జి కుసుమ సతీష్ బాబు అభిప్రాయం వ్యక్తం చేశారు .ప్రపచంలోని ప్రముఖ ప్రఖ్యాత గాంచిన క్షేత్రాలను జాతికి అంకితం ఇవ్వడంతో పాటు భారత దేశాన్నీ వీశ్వ గురువుగా నిలబెట్టే ప్రయత్నంచేయడం పై ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కారణ జన్ముడని దేశం అన్ని రంగాలలో అసాదరణ అభివృద్ధి సాధిస్తోందని గతంలో ఏ ప్రధాన మంత్రి చేయని వింధగా దేశ సాంసవా రస్కృతిక వారసాత్వన్ని పున:స్థాపన చేస్తూ ప్రపంచంలో భారత దేశన్నీ విశ్వ గురువుగా గుర్తింపు సాధించే దిశగా ప్రధాన మంత్రి సంకల్పంతో ఉండడం దేశ ప్రతి పౌరుడు గన్వించాలని అన్నారు అయోధ్యలో భవ్య రామ మందిర పునర్నిర్మాణం, దివ్య కాశి ,భవ్య కాశి జాతికి అంకితం చేయడం ,కేదార్నాథ్ ధామ్ పునరుద్ధరణ ,ప్రపంచ ప్రమాణాలతో చార్ధామ్ యాత్ర ,వీసా లేని



యాత్రికుల కోసం కర్తార్పూర్ కారిడార్ అంకితం ఇవ్వడం ,బుద్ద సర్యూట్, జైన్ సర్క్యూట్ నిర్మాణం వంటి అనేకపనులు భారత్ కు ప్రత్యేక గుర్తింపును ఇస్తున్నాయని అన్నరు. అత్యంత జనాదరణ పోందిన మన ప్రధాన మంత్రి దూరదృష్టితో కూడిన నాయకత్వం కారణంగానే ఈ మహత్తరమైన కార్యాలు జరుగుతున్నాయని అన్నారు అందులో భాగంగా ఉజ్జయినిలో కొత్తగా పునర్నిర్మించిన మహకాళ్ఆరిడారు గౌరవ ప్రధానమంత్రి శ్రీనరేంద్ర మోదీ గారు జాతికి అంకితం ఇచ్చారు. ఈ కారిడార్ కు మమకాల్ లోని అని పేరు పెట్టడం ఈ చారిత్రాత్మక సందర్భంలో జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు, పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా పక్షాన ఉత్సా హంగా ఈలైవ్ కార్యక్రమం ద్వారా ఆలయ అర్చకులతో పాటు ప్రజలకు నాయకులకు తిలకించేందుకు ఏర్పాటు చేయడం భారత సంస్కృతి అధివృద్ధికి దోహద పడుతుంతన్నారు.

# వరంగల్ వార్త

## దామెర బండ చెరువులో చేప పిల్లలను కలిపిన మత్స్యకారులు

ఎల్కతుర్తి, అక్టోబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని దామెర గ్రామంలో మత్స్యకారులు ప్రభుత్వ పరంగా ఇచ్చే సబ్సీడీలో భాగంగా చేపపిల్లలను కలిపినట్లు మత్స్యకారులు తెలిపారు. గ్రామంలోని బండ చెరువు మొదలగు పెద్ద చెరువులో చేప పిల్లలను కలిపినట్లు సంఘం అధ్యక్షులు తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో చేప పిల్లలు పెరగడం వల్ల ఆదాయం వచ్చి కుటుంబాన్ని పోషించుకుంటున్నామని ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యులుగా గ్రామ సర్పంచ్ చల్లా రవీందర్ రెడ్డి హాజరై వారు చేప పిల్లలను కలిపి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కడారి బిక్షపతి వార్డు సభ్యులు కడారి రాజేందర్ రాంసింగ్ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కొక్కు తిరుపతి కుక్కల రవి, రవికుమార్ రాజు, కడారి బాల ఎల్లయ్య తదితరులున్నారు.

## కార్మికుల కష్టసుఖాల్లో సంఘం అండగా ఉంటుంది

**జిల్లా అధ్యక్షుడు మూల వీరనర్సింహులు**

మామునూర్ అక్టోబర్12 ప్రభాతవార్త:



భవణ నిర్మాన రంగాల కార్మిక సంఘం బిఎన్ఆర్‌కేఎస్ కార్మికులకు ఇతర కార్మిలకు సైతం రాష్ట్ర జిల్లా నాయకులు కష్టసుఖాల్లో అండగా ఉంటారని బిఎన్ఆర్‌నఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు మూల వీరనర్సిం ంహులు అన్నారు. హన్మకొండ డివిజన్ కన్వీనర్ జి.నరేందర్ తండ్రి బ్రెయిన్ ట్యూమర్ తో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని సాటి కార్మికులతో వచ్చి పరమార్శించారు. పరమార్శించిన వారిలో రాష్ట్ర కార్యదర్శి పంకెర్ల కుమారస్వామి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేముకొండ సంపత్, వరంగల్ జిల్లా అధ్యక్షడు చిలువేరు రాజేందర్, హన్మకొండ జిల్లా ప్రదాన కార్యదర్శి ఎండి అజీమోద్దీన్, జిల్లా ప్రచార కార్యదర్శి జేరిపోతుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘం అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం

**జాల్లా అధ్యక్షుడు ఎండి సాదిక్**

మామునూర్ అక్టోబర్12 ప్రభాతవార్త:

తెలంగాణ భవణ నిర్మాణ రంగాల రార్మిక సంఘం కు సంబందించిన కార్మికుల భవిష్యత్తు కార్యచరణ దృష్ట్య నగరంలోని ఏకశిలా పార్క్‌లో హన్మకొండ జాల్లా అధ్యక్షడు ఎండి సాదిక్ ఆద్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం అభివృద్ధి, కార్మికుల సంక్షేమ పధకాలు, సమస్యల పరిష్కారం కోసం సమావేశం నిర్వహించినట్లు, అనంతరం ఈనెల 5న నగరం కు సంభందించి కమిటీలు వేయడం జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు తెలిపారు. బిఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎంజాల మల్లేశం, ఉపాధ్యాక్షుడు బస్కె దశరంథం, ప్రదాన కార్యదర్శి తేలు సారంగపాణి, సారంగపాణి, ముఖ్య అతిదులుగా ఇతర సంఘాల నాయకులు అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

జనగామ వార్త



## కాంగ్రెస్‌పార్టీ మండల బీసీసెల్ అధ్యక్షునిగా బర్లకుమార్

*లింగాలఘణపురం, అక్టోబరు 12, ప్రభాతవార్త:*

కాంగ్రెస్‌పార్టీ లింగాలఘణపురం మండల బీసీసెల్ అధ్యక్షునిగా సిరిపురం గ్రామానికిచెందిన బర్లకుమార్ ను నియమించినందున జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ బీసీసెల్ అధ్యక్షులు లొక్కుంట ్ల ప్రవీన్ ఆర్డర్‌కాపీని



అందించారు. ఈసందర్భంగా బర్లకుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను మండల బీసీసెల్ అధ్యక్షునిగా నియమించడంపట్ల సహకరించిన పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ కోఆర్డినేటర్ కర్రె రాజశేఖర్, లింగాలఘణపురం సర్పంచ్ విజయ మనోహర్, ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య, కుందారం ఎంపీటీసీ, మందపురం రజిత ఉపేందర్, సాంస్కృతిక సేన జనగామ జిల్లా అధ్యక్షులు బోయిని శ్రీనివాస్, సీనియర్ నాయకులు కీసర రంగారెడ్డి, బర్ల బీరయ్య, పడిదే శేకర్, బస్వగాని భాస్కర్, శ్రీకాంత్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## తెలంగాణలోనే జానపద కళలకు గుర్తింపు

*పాలకుర్తి, అక్టోబరు 12, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోనే జానపద కళలకు గుర్తింపు వచ్చిందని జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, శ్రీవేంకటేశ్వర చిందు యక్షగాన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం జలంధర్ ఆధ్వర్యంలో బుధవారం మండలకేంద్రంలోని గుడివాడ చౌరస్తా నుంచి రాజీవ్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత సీఎం కేసీఆర్ రాష్ట్ర కవులకు, కళాకారులు తగిన ప్రధాన్యత ఇచ్చారని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో పాలకుర్తి నియోజకవర్గంలోని కళాకారులను అన్నివిధాలుగా ఆదుకుంటున్నారని అన్నారు. తెలంగాణ నేల అనేక సాహిత్య ప్రక్రియలకు పుట్టినిల్లు అని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మదార్, సర్పంచ్‌లు వి.యాకాంతరావు, ఇమ్మడి ప్రకాష్, తెరాస పార్టీ అధ్యక్షుడు పి.నవీన్, ఎల్లయ్య, డాక్టర్ కల్నల్ భిక్షపతి, చిందు యక్షగాన కళాకారులు గడ్డం సమ్మయ్య, గడ్డం శ్రీనివాస్, గడ్డం హరికృష్ణ, రజిత్కాది, ప్రనతాప్, వెంకన్న, పరశురాములు, బైండ్ల, ఒగ్గుడులో, కోలాటం, డప్పుచ, చిందుయక్షగానం, కాటిపాపరి, శారద కళాకారులు, జానపద కళాకారులు పాల్గొన్నారు.




## కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలి..!

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 12, ప్రభాతవార్త:*

మండలంలోని శివునిపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉప్పుగల్లు వెళ్లేరోడ్డు అలాగే రైల్వేస్టేషన్ మూలమలుపు మసీద్ దగ్గర గెస్ట్‌హౌస్ ముందు రోడ్డు గుంతలుపడి ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. తూతూమంత్రంగా రోడు ్డనిర్మాణాలు చేపటి ్ట అధికారులు చేతులు దులుపుకున్నారని కాంగ్రెస్‌పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ విమర్శి ంచారు. బుధవారం సతీష్ మాట్లాడుతూ రోడ్డువేసి సంవత్సరం గడవక ముందే రోడ్డు దెబ్బతినడం ఎవరి తప్పిదం కాంట్రాక్టర్‌దా లేక అధికారులదా, ప్రజాప్రతినిధులదా అని ప్రశ్నించారు.



నాణ్యతలేకుండా రోడ్డునిర్మాణం చేసి బిల్లులు తీసుకునే కాంట్రాక్టర్లు ఉన్నంత కాలం ఈ రోడ్ల వ్యవస్థ అవస్థపాలే అవుతుందన్నారు. రోడ్డు గుంతలు పడి ప్రయాణీకులకు, వాహనాలు ప్రమా దాలకు గురవుతుంటే మామూళ్ల మత్తులో అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండడం బాధాకరమన్నారు. ప్రజల అభివృద్ధి పనులకోసం కోట్లాది రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తే అభివృద్ధి కంటే ఎక్కువ కమిషన్ రూపంలో



ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజా ధనాన్ని దోచుకుతింటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణానికి బాధ్యులైన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టర్‌ను వెంటనే బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని సతీష్ డిమాండ్‌చేశారు. లేనియెడల కాంగ్రెస్‌పార్టీ తరపున పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

## బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏనుగుల ఎర్రరామయ్య

*బచ్చన్నపేట, అక్టోబరు 12, ప్రభాతవార్త:*

బీజేపీ పార్టీ ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని కట్కూరు గ్రామానికిచెందిన ఏనుగుల ఎర్ర రామయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జనగామ జిల్లాలో జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి అధ్యక్షతన ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ ఆధ్వర్యంలో ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షుడిగా ఏనుగుల ఎర్ర రామయ్య ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లానాయకులు వివిధ మండలాల నాయకులు పలు గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన నాయకులను శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎర్ర రామయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు బాధ్యతలు అప్పగించినందుకు బీజేపీ పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని, తమ ఎన్నికకు సహకరించి అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి, మండల కార్యదర్శి గణేష్, కట్కూరు గ్రామశాఖ అధ్యక్షులు కదునూరి పాండు, దళితమోర్చ అధ్యక్షులు యనమల పరిచయ, పార్టీనాయకులు పాల్గొన్నారు.



## చిరుప్రాయం నుంచే సేవాభావం అలవర్చుకోవాలి

*జనగామ టౌన్, అక్టోబరు 12, ప్రభాతవార్త:*

పరోపకార సహకారం తత్వం చిరుప్రాయం నుంచే అలవర్చుకోవాలని లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కన్నపరశురాములు అన్నారు. లయన్స్‌క్లబ్ జనగామ బి బాయిజ్ విస్తరణ చైర్మన్ కన్న శ్రీనివాస్‌కుమారుడు మోహనకృష్ణ పదవ పుట్టినరోజు వేడుక వర్ధన్ ఆశ్రమంలో పిల్లలతో బుధవారం సాయంత్రం జరిగింది. ఈసందర్భంగా బియ్యం, పప్పులు తదితర నిత్యావసర వస్తువులను ఆశ్రమానికి వితరణ చేశారు. ఆశ్రమ పిల్లలకు కేక్, చాక్లెట్లు పంపిణీచేసి వారితో గడపడం వల్ల పిల్లల్లో సౌభ్రాతృత్వం ఆలోచనలు చిగురిస్తాయని ఆశ్రమ నిర్వాహకురాలు కత్తుల లక్ష్మీ అన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బుక్క బాలబరద్వాజ్, కిషోర్, బాలరాజు, సత్యమ్మ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.




## మునుగోడులో తెరాస అభ్యర్థి గెలుపుకోసం ప్రచారం

*జనగామ, అక్టోబరు 12, ప్రభాతవార్త:*

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదేశానుసారం నియోజకవర్గ కోఆర్డినేటర్ గుజ్జ సంపత్‌రెడ్డి పర్యవేక్షణలో మునుగోడులోని నవిల్లగూడెం గ్రామంలో ఇంటింటికి ప్రచారంలో టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఓటువేయాలని కోరుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న విధానాల గురించి ప్రచారం చేశారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎరెడ్ల మోహన్‌రెడ్డి, జగనామ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సింహులు, మాజీ కౌన్సిలర్ కన్నారపు ఉపేందర్, యువజన నాయకులు మిద్దెపాక లెనిన్, మోతె ఐలయ్య, బక్కరవి, తుంగ సతీష్, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు దుస్తులు పంపిణీ

*రఘునాథపల్లి, అక్టోబరు 12, ప్రభాతవార్త:*

లయన్స్‌క్లబ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో బాంజీపేట గ్రామపంచాయతీ పరిధిలోని పిట్టలోని గూడెంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు దుస్తులు, పండ్లు పంపిణీచేశారు. బుధవారం లయన్స్‌క్లబ్ సభ్యులు లయన్ నీలం రామకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు దుస్తులు, పండ్లు పంపిణీచేశారు. ఈసందర్భంగా క్లబ్ అధ్యక్షులు కూరేళ్ల ఉపేందర్ గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నతమైన ఉద్యోగాలు పొంది పలువురికి ఆదర్శంగా ఉండాలన్నారు. అలాగే లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి సేవా కార్యక్రమంలో ముందుంటున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కూరెల్ల ఉపేందర్, పూర్వ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సీనియర్ లయన్ చిరంజీవులు పాల్గొన్నారు.



# సహ చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం వంటిది

**-మండల అధ్యక్షుడు బొడ్డు అరుణ్ కుమార్**

**-ఘనంగా సహ చట్టం ఆవిర్భావ వేడుకలు**



కాటారం, అక్టోబర్ 12, ప్రభాతవార్త
సమాచార హక్కు చట్టం 18వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాటారం మండలకేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా సహ చట్టం మండల అధ్యక్షుడు బొడ్డు అరుణ్ కుమార్ మాట్లాడుతూ..సమాచారం హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిదని అన్నారు. పాలనలో పారదర్శకత పెంచి అవినీతి నిర్మూలనకు బీజం వేసి జవాబుదారీతనం పెంచే సహ చట్టం అమల్లోకి వచ్చి 18సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వం సమాచార కమీషన్ ప్రజలకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అదేవిధంగా సెక్షన్ల గురించి ప్రతి గ్రామంలో అవగాహన సదస్సును నిర్వహిస్తామని తెలిపారు. సహ చట్టం మండల అధ్యక్షుడు బొడ్డు అరుణ్ కుమార్, అంతర్గాం రాజబాబు, మేనం శ్రీనివాస్, తాటిపల్లి కృష్ణ, మంత్రి పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# హత్య కేసులో నిందితుల అరెస్ట్



మొగుళ్లపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త
మండలంలోని పర్లపల్లి గ్రామంలో జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి బుధవారం కోర్టులో హాజరు పరి,ఇ రిమాండ్‌కు తరలించడం జరిగిందని మొగుళ్లపల్లి ఎస్ఐ జె.శ్రీధర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు..గ్రామానికి చెందిన కూరపాటి రాములు బ్రతుకుదెరువు కోసం సూరత్‌కి వెళ్లాడు. అప్పుడప్పుడు గ్రామానికి వచ్చి వెళుతుండేవాడు. ఈక్రమంలో భార్యపై అనుమానం పెంచుకొని కుమారులు తనకు పుట్టలేదని ఇంటికి వచ్చినప్పుడల్లా అనుమానించేవాడు. ప్రస్తుతం గ్రామంలో నివాసం ఉంటున్నాడు. ఇంట్లో పలుమార్లు గొడవలు జరిగాయి. మనస్పర్థలతో కొడుకులు నరేష్, శ్రీనివాస్, కోడలు శిరీషతో కలిసి భర్తకు దూరంగా రమ 5నెలలుగా పరకాలలో జీవనం కొనసాగిస్తోంది. రోజురోజుకు గొడవలు పెరుగుతుండడంతో భర్తను చంపితేనే ప్రశాంత జీవితం గడపవచ్చనే ఉద్దేశ్యంతో పథకం ప్రకారం ఈనెల 9వ తేదీన రాత్రి గ్రామంలోని ఇంటికి వచ్చి మృతుడిని రోకలి బండతో కొట్టి చంపారు. మృతుడి సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ముగ్గురు నిందితులను పట్టుకొని కోర్టులో హాజరు పరుచడం జరిగిందని, నిందితుల్లో ఒకరు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.

# రికార్డులను పరిశీలించిన డిపిఓ ఆశాలత



చిట్యాల, అక్టోబర్ 12, ప్రభాతవార్త
పారిశుద్ధ్య పనుల పట్ల గ్రామ పంచాయతీ పాలకవర్గం సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని డిపిఓ ఆశాలత అన్నారు. బుధవారం మండలంలోని నవాబుపేట గ్రామ పంచాయతీ రికార్డులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈసందర్భంగా డిపిఓ మాట్లాడుతూ..గ్రామంలోని పారిశుద్ధ్య పనులను పాలకవర్గం వార్డులను తనిఖీ చేస్తూ ఎప్పటికప్పుడూ శుభ్రంగా ఉంచేవిధంగా కృషి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం నుండి మంజూరయ్యే నిధులను గ్రామాల అభివృద్ధి కోసం సద్వినియోగం చేసుకొని గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని డిపిఓ ప్రజాప్రతినిధులకు సూచించారు. అందుకోసం అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు సహకారంతో సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ రాము, సర్పంచ్ కొనిరెడ్డి సాయిసుధ-రత్నాకర్ రెడ్డి, కార్యదర్శి సుచరిత, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులను భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయి

**-బాలల పరిరక్షణ అధికారి రాజ కొమురయ్య**



చిట్యాల, అక్టోబర్ 12, ప్రభాతవార్త
ప్రతి ఒక్కరూ బాలల అవగాహన కలిగి ఉండాలని హక్కులను భంగం కలిగించినట్లయితే చట్టపరమైన చర్యలుంటాయని బాలల పరిరక్షణ జిల్లా అధికారి జి.రాజకొమురయ్య అన్నారు. బుధవారం మండలంలోని వెంచరామి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాలల హక్కుల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా బాలల పరిరక్షణ అధికారి మాట్లాడుతూ..బాలల సంరక్షణ ధ్యేయంగా గ్రామస్థాయి కమిటీలు పనిచేస్తాయని అన్నారు. ఈసందర్భంగా వివిధ విభాగాలకు చెందిన 16మందితో కమిటీ చేశారు. కమిటీ చైర్మన్‌లుగా సర్పంచ్ కచ్చు మల్లేషం, కార్యదర్శిగా పంచాయతీ కార్యదర్శి ఇలియాన్, కన్వీనర్‌గా అంగన్‌వాడీ టీచర్ కె.స్వప్న వ్యవహరించనున్నట్లు ఐసిడిఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ జయప్రదలు కమిటీలతో కలిసి పనిచేస్తాయన్నారు. ఎవరైనా బాలల హక్కులకు భంగం కలిగించినట్లయితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, పిల్లలకు ఏమైనా సమస్యలు ఎదురైతే 1098టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె.శ్రీకాంత్, డిసిపియు సోషల్ వర్కర్ ఎం.శైలజ, ఔట్ రీచ్ వర్కర్ పి.సోషల్ కుమార్, ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.




# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపిపి

పలిమెల, అక్టోబర్ 12, ప్రభాతవార్త



పలిమెల మండలంలోని సర్వాయిపేట గ్రామంలో జెడ్పీ నిధులతో రూ.8లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బుధవారం ఎంపిపి కురుసం బుచ్చక్క టెంకాయ కొట్టి ప్రారంభింపజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపితో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గుండెబోయిన వెంకటస్వామి, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి రామ్మోహన్ రావు, మాజీ సర్పంచ్ కుమ్మరి మల్లయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూపతి దేవేందర్, చౌదరి శ్రీను, గణపతి, లంగారి ధన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# కామన్‌పల్లిలో పోడు భూముల సర్వే

పలిమెల, అక్టోబర్ 12, ప్రభాతవార్త



పలిమెల గ్రామ పంచాయతీ పరిధిలోని కామన్‌పల్లి ఆవాస గ్రామంలో పోడు భూముల కొరకై సర్వే నిర్వహించారు. ఈసర్వేలో ఫారెస్ట్ రైట్స్ కమిటీ అధ్యక్షుడు వాసం సుధాకర్, తోలెం నర్సింగరావు, బీట్ ఆఫీసర్ సనిత్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన పోడుదారులకు పోడు భూములను కల్పించాలి

**-ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్**

**-బొగ్గులపల్లెలో పోడు భూముల సర్వే**

మహాముత్తారం, అక్టోబర్ 12, ప్రభాతవార్త
మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బొగ్గులపల్లెలో బుధవారం అధికారులు పోడు రైతులతో కలిసి పోడు భూముల సర్వేను నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ మాట్లాడుతూ..అర్హులైన పోడుదారులకు న్యాయం చేకూరేవిధంగా పోడు భూములను ఇప్పించి ఆదుకోవాలన్నారు. ఈసర్వేలో సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, ఎఫ్ఆర్‌సి కమిటీ సభ్యులు, ఫారెస్ట్ బీట్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, వార్డు సభ్యులు, పోడు రైతులు పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# గెలుపు ఓటములు సహజం

## -భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస రావు

భూపాలపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

2022–23 ఆర్థిక సంవత్సరానికి గాను డబ్ల్యుపిఎస్ అండ్ జిఏ వారి ఆధ్వర్యంలో కంపెనీ లెవల్ కల్చరల్ పోటీలను నిర్వహించారు. ఇట్టి పోటీల్లో అన్ని ఏరియాల నుండి కళకారులు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాస రావు హజరయ్యారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి జిఎం మాట్లాడుతూ..గెలుపు ఓటములు అనేవి సహజం అని అన్నారు. ఎవరూ ఎలాంటి అపోహలు



పెంచుకోకుండా పోటీలో తమతమ కలలను ప్రదర్శించి కోల్ ఇండియా స్థాయిలో పాల్గొని సింగరేణికి ఎన్నెన్నో పథకాలు సాధించాలని కోరారు. అనంతరం కళకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కంపెనీ లెవల్ స్థాయి పోటీలలో మొదటి బహుమతి గెలుపొందిన కళకారులు కోల్ ఇండియా స్థాయిలో కల్చరల్ పోటీలకు అర్హులని తెలియజేశారు. 21రకాల సాంస్కృతిక కార్యక్రమాలలో 300కళకారులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఏజిఎం ఎన్.రామలింగం, ఎస్ఓ2 జిఎం ఆర్.విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, గౌరవ క్రీడల కార్యదర్శి గుండు రాజు, ఏఐటియుసీ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, పోటీలకు న్యాయ నిర్ణేతలుగా రంగా జ్యోతి, ప్రదీప్ కుమార్, సిహెచ్ హరిబాబు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్లు సుందర్ రాజ్, జాన్ వెస్లీ, అశోక్, రమేష్, పర్స శ్రీనివాస్, పాక శ్రీనివాస్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్, జనరల్ కెప్టెన్ ఎస్.శ్రీనివాస్ రెడ్డి, కల్చరల్ కెప్టెన్ ఈ.రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### -హోమియో వైద్యాధికారిణీ డా.సునీత

చిట్యాల, అక్టోబర్ 12, ప్రభాతవార్త




విద్యార్థులు వ్యాధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని హోమియోపతి డాక్టర్ సునీత అన్నారు. బుధవారం మండలంలోని జూకల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ పర్యవేక్షణలో ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా హోమియోపతి ఉచిత వైద్య శిబిరాన్ని హోమియో డిస్పెన్సరీ చల్లగా వైద్యురాలు సునీత ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్న విద్యార్థులకు ఉచితంగా హోమియో మందులను అందజేశారు. విద్యార్థులు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వైద్యులు రాధికా రాణీ, మమత, ఎం.స్వరూప, వీనా వాణీ, రంజిత్, యోగానంద చారి కుమార్ రఫీ శ్రీదేవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శంకంగా సహ చట్టం అమలు చేయాలి

మొగుళ్ళపల్లి,అక్టోబర్12,ప్రభాతవార్త:



సమాచార హక్కు చట్టాన్ని ప్రభుత్వాలు పారదర్శంకంగా అమలు చేయాలని సహచట్టం రక్షణవేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..సహచట్టం ఏర్పడి 18 సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వాలు ప్రజలకు చట్టం పై అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైనాయని విమర్శించారు.ప్రజలు వివిద సమాచారాల కోసం ధరఖాస్తు చేస్తే, అదికారులు దరఖాస్తుదారులకు సమాచారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.ఇప్పటికి లక్షలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని,సమాచారం అడిగే సామాజిక కార్యకర్తలపై దాడులకు దిగుతున్నారని,ఇటు వంటి సంఘటనపై సమాచార కమిషన్ చూసి చూడనట్ల వ్యవహరిస్తుందన్నారు. సహ చట్టం అమలులో లోటుపాట్లు లేకుండా చూడాలని కోరారు.

## ఉపాధిహామీ ఆడిట్ బహిష్కరణ

ములకలపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :

మండల పరిధిలోని జగన్నాధపురం పంచాయతీ సర్పాపురం గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా చేసిన పనులను సామాజిక బృందం బుధవారం డోర్ టూ డోరు సర్వే చేస్తున్న సమయంలో స్థానిక మేట్ దగ్గరుండి సర్వే చేపిస్తున్నడన్ని గ్రామస్తులు సామాజిక తనిఖీని బృందాన్ని బహిష్కరించారు.డోరు టూ డోరు సర్వే చేసేటప్పుడు మేట్‌ను పక్కన పెట్టి సర్వే చేయడం ఏంటన్ని బృందాన్ని నిలదీసారు.మా గ్రామంలో ఉపాధిహామి పథకం పనులలో అవకతవకలు జరిగాయని,ఉపాధిహామీ పథకంలో పనులు జరగని చోట నేమ్‌బోర్డులు ఏర్పాటు చేసి బిల్లులను మంజూరు చేశారు. సామాజిక తనిఖీ బృందం గ్రామానికి వచ్చే సమయంలో నేమ్‌బోర్డులు అధికారులు తొలగించారని ఆరోపిస్తు నిరసన తెలిపారు. పనులు జరిగిన ప్రాంతంలో బోర్డులు ఏర్పాటు చేసిన తర్వాత పారదర్శకంగా తనిఖీలు చేయాలని కోరారు. అదేవిధంగా మేట్లు రైతుల దగ్గర నుండి డబ్బులు వసూళ్ల చేసి టీపే కుటుంబసభ్యులకు పోన్‌పే ద్వారా పంపడం జరిగిందని, పనికి వెళ్లని వారికి కూడా మస్టర్ చేయడం జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు. మొక్కలు లేవు కానీ వాటికి డబ్బులు వస్తున్నాయని, ఎంపీడీవోకు మేము గతంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సోషల్ ఆడిట్‌ను బహిష్కరించిన వారిలో ఎం.నరేష్, కృష్ణ, సున్నం రాములు, శ్రీనివాసరావు, కాంతమ్మ, మహేష్, ముత్తయ్య, సాయిరాం, చెన్నారావు, తిరుపతిరావు, వాదే వెంకటేష్, ఎం.వెంకటేశ్వర్లు, కె.మల్లయ్య తదితరులు ఉన్నారు.

## ఉన్నత లక్ష్యం పెట్టుకోండి..

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 12, ప్రభాతవార్త:



ఉన్నత లక్ష్యం పెట్టుకోండి అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ కంప్యూటర్ సైన్స్ విభాగం విద్యార్థులు 31మందికి వరంగల్ నగరంలోని సాఫ్ట్ పాత్ సిస్టమ్ సాఫ్ట్ వేర్ కంపెనీలో ప్రాంగణ నియామకాలు సాధించిన సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ వారి నియామక పత్రాలను అందచేస్తూ మాట్లాడారు. ప్రారంభం నుంచే ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలని అన్నారు. విశ్వవిద్యాలయ కంప్యూటర్ సైన్స్ విభాగంలో సెప్టెంబరు 28వ తేదీన నిర్వహించిన ప్రాంగణ నియామకాల ప్రక్రియలో భాగంగా విశ్వవిద్యాలయ కంప్యూటర్ సైన్స్ విభాగ ఎంసీఏ, ఎంఎస్సీ కంప్యూటర్ సైన్స్ నుంచి 23మంది విద్యార్థులు, అదేవిధంగా సుబేదారి పీజీ కళాశాల నుంచి 8మంది విద్యార్థులు ఎంపికైనట్లు విభాగాధిపతి డాక్టర్ డి.రమేష్ తెలిపారు. వీరు వరంగల్ నగరంలో పనిచేయాల్సి ఉంటుందని వీరి వార్షిక వేతనం రూ.2.75లక్షలు ఉంటుందని, వీరి పనితీరును బట్టి వేతనంలో పెరుగుదల ఉంటుందని ప్రాంగణ నియామకం పొందిన విద్యార్థులను క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్, డాక్టర్ బి.రమ, మంజుల, వేణుగోపాల్‌రెడ్డి అభినందించారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

దుగ్గొండి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ఈ వర్షాకాలంలో విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని డాక్టర్ రవీందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో బుధవారం ఆర్‌బిఎస్‌కే ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. దీర్ఘ కాలికల వ్యాధులకు రెఫరల్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య సూత్రాలను పాటించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మృదుల, మార్త, ప్రిన్సిపాల్ దేవేందర్, దివ్య, విజయలక్ష్మి, కోమల, ఉపాధ్యాయులు, సుకుమార్, సోమారాణి, ప్రభాకర్, రాజు, సురేష్, కోటి, కిరణ్, బషీర్, రమేష్, సుభాష్, కర్ణాకర్, దేవేందర్, సంతోష్, సునిత, అనిత తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఎఇపై మండిపడ్డ మండల సభ

దుగ్గొండి, అక్టోబర్ 12, ప్రభాతవార్త



గ్రామాల్లో అస్తవ్యస్తమైన విద్యుత్ సరఫరా జరుగుతుండగా పలు గ్రామాల్లో విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని దుగ్గొండి మండల సర్వసభ్య సమావేశం విద్యుత్ ఎఇపై పలువురు ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం దుగ్గొండి మండల సర్వ సభ్య సమావేశం ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మల్లంపల్లి సర్పంచ్ చుక్క రమేష్ పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, అర్హులైన గీతా, చేనేత, వృద్ధాప్య, వింతంతువులకు పెన్షన్లు మంజూరి చేయాలని ప్లేకార్డులు పట్టుకొని సభ దృష్టికి తీసుకెళ్లారు. మండల సభలో అంశాలపై చర్చిస్తుండా మల్లంపల్లి సర్పంచ్ కలగజేసుకోవడంతో వాగ్వివాదం జరిగింది. విద్యుత్ సరఫరా పట్ల నిరంతరం ప్రతి గ్రామంలో అంతరాయం ఏర్పడుతుందని పలువురు సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్ అధికారులు పనితీరు సక్రమంగా లేదని వెంకటాపురం సర్పంచ్ రాజేశ్వర్‌రావు తిమ్మంపేట సర్పంచ్ మోడెం విద్యాసాగర్ అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో లూస్ వైర్లు వ్రేలాడుతున్నాయని ప్రమాధం జరిగిన పరిస్థితులు ఉన్నా ఎఇ పట్టించుకోవడం లేదని అన్నారు. 15రోజుల్లో సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. మండలంలో ఉద్యానవన శాఖాధికారులు, రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వడం లేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. కేశవపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది సరిగ్గా రావడం లేదని సర్పంచ్ రావూరి నారాయణరెడ్డి సభ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు పిండి కుమారస్వామి, సుమన్, మోర్తాల రాజు, మమత మోహన్, లావణ్య యుగేందర్, సొసైటి చైర్మన్లు సుకినె రాజేశ్వర్‌రావు, ఊరటి మైపాల్‌రెడ్డి, బట్టు పైడి, ఎంపివో శ్రీధర్‌గౌడ్, పిఆర్ఎఇ వెంకటేశ్వర్లు, ఎంఇవో చదువుల సత్యనారాయణ, డాక్టర్లు, ప్రార్ధన లాలస, సర్పంచ్‌లు, మొగ్గం మహేందర్, పాషం పోశాలు, అంబరగొండ సుమలత నరేందర్, డాక్టర్లు రామ్మోహన్, శారద, బాలాజీ, అంగన్‌వాడి సూపర్‌వైజర్ శ్రీదేవి, వార్డెన్ రవి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యువజన అవార్డుకు గుజ్జుల రాజ్‌కుమార్ ఎంపిక

దుగ్గొండి, అక్టోబర్ 12, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ప్రశాంతి మహిళా సమాఖ్యలో వెలుగు ఏపిఎంగా గుజ్జుల రాజ్‌కుమార్ విధులు నిర్వహిస్తున్నా న్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ కోలంపూర్ మలేసియాలో జరిగే ప్రపంచ దౌత్య వేత్తల సదస్సుకు జాతీయ యువజన అవార్డుకు ఎంపికైనట్లు ఆయన అన్నారు. కోలంపూర్ మలేసియాలో జరిగే ప్రపంచ దౌత్య వేత్తల సదస్సులో అవార్డును అందుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గత 25 సంవత్సరాల పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. ఈ అవార్డును అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## పాలసీదారుల మరియు ఏజెంట్ల సమస్యలను వెంటనే షరిష్కరించాలి

**- లియాఫీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వై.వి. కృష్ణారావు**

*మహబూబాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:*
గత కొన్ని రోజులుగా జీవిత భీమా సంస్థలో పాలసీదారుల మరియు ఏజెంట్ల సమస్యలను వెంటనే షరిష్కరించాలని లియాఫీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వై.వి. కృష్ణారావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఎల్ఐసి కార్యాలయం ముందు బ్రాంచ్ అధ్యక్షులు బానోత్ రామచంద్ర అధ్యక్షతన (రెస్ట్ డే) ధర్నా నిర్వహించారు. అనంతరం ఈ ధర్నాలో వై.వి. కృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ 1956లో ఎల్ఐసి స్థాపించబడిందని ఆనాటి నుండి ఈ నాటి వరకు ఏజెంట్ల ద్వారా పాలసీదారులను చేర్పిస్తూ దేశవ్యాప్తంగా ముందడుగు వేస్తూ కొన్ని లక్షల పాలసీలను కట్టించి ఈ సంస్థకే ఉన్నతమైన మంచి పేరును తీసుకువచ్చారన్నారు. ఏజెంట్ల వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. డివిజన్ కోశాధికారి బెల్లంకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ 5 సం॥లు లాప్స్ అయిన పాలసీలను మరల పునరుద్ధ రించాలని అదే విధంగా పాలసీదారులకు బోనస్‌లను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో లియాఫీ డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ వెంకట నారాయణ, లియాఫీ సీనియర్ ఏజెంట్లు చౌడవరపు విద్యాసాగర్, యర్నం శ్రీరాములు, ముత్యం వెంకటేశ్వర్లు, కొండబత్తుల ఈశ్వర్ కుమార్, వెంకట రమణారెడ్డి, రావిరాల పురుషోత్తం, మదార్, శ్రీనివాస్, నారాయణ, నర్సింహారావు, రాజవర్ధన్ రెడ్డి, పాశం శ్రీనివాస్, జమీల్, ఐలయ్య, శ్రీనివాస్, కృష్ణమూర్తి, బస్వ శ్రీనివాస్, రబ్బాని, ఖలీం, జె.వి. రమణ, వెంకన్న, ఎ.బి.బి. చారి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.






## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో క్వింటా పులిహోర ప్రసాదం వితరణం

*గార్ల, అక్టోబర్12 ప్రభాతవార్త:*
ఏడుకొండలవాడు స్వయానా వేటమార్గనా వచ్చి గార్ల మండల మర్రిగూడెం గ్రామసమీపాన కోరుకున్న భక్తులకు కొంగుబంగార ంగా వెలసిన శ్రీవేట వెంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారి ఆలయం ఆవరణంలో మండల ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో 1క్వింటా పులిహోర ప్రసాదంను పంపిణి చేశారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా 5వరోజు తదియ బుధవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని తెప్పోత్సవంను తిలకించడానికి వచ్చిన భక్తుల కోసం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పులిహోర ప్రసాద పంపిణి కార్యక్రమంలో ఎస్సై బాణోత్ వెంకన్న ముఖ్య అతిధిగా పాల్గొని పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం మండల అధ్యక్షులు అత్తులూరి సత్యనారాయణ, కార్యదర్శి పుల్లఖండం కనకశేఖరం, కోశాధికారి కొదుమూరి రాకేష్, సభ్యులు పుల్లఖండం రమేష బాబు, పుల్లఖండం రాంబాబు, పుల్లఖండం వేణుగోపాల్, వేమిశెట్టి శ్రీనివాసరావు, చందా మీనేశ్వరరావు, మిట్టపల్లి కామేశ్వరరావు, సోమాశ్రీకాంత్, చారుగండ్ల రవికుమార్, యడమకంటి సాయి, కార్తిక్ బ్రదర్స్, అత్తులూరి రమాదేవి, వేమిశెట్టి కవిత, పబ్బిశెట్టి తరంగిణి, పుల్లఖండం కవిత, తదితరులున్నారు.



## సిపిఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:*
ఈ నెల 14 నుండి 18 వరకు విజయవాడలో జరిగే సిపిఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండల



కేంద్రంలోని సిపిఐ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు, గార్ల మండల వైస్ ఎంపీపి కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ మహాసభకు లక్షలాది మంది హాజరు కావాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం దేశ రాజకీయాలతో పాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం నాంది పలుకుతుందన్నారు. భూమి కోసం, భుక్తి కోసం దేశ ప్రజల విముక్తి కోసం పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడే భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, నాదెళ్ల పద్మ, కళింగ రెడ్డి, గంగరబోయిన రాజు, మందనపు రాజు, శాంతి, పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**

*మరిపెడ, అక్టోబర్ 12, ప్రభాతవార్త:*
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని పౌరసరఫరాల కేంద్రం వద్ద 24వ జాతీయ



మహాసభలకు సంబంధించిన గోడ ప త్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 నుండి 18 వరకు విజయవాడలో సిపిఐ 24వ జాతీయ మహాసభలు జరుగుతున్నందున మహబూబాబాద్ జిల్లా నుండి ప్రత్యేక రైలును ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పార్టీలకు, కులాలకు, మతాలకతీతంగా అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున జాతీయ మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, కర్ణం రాజన్న, అబ్దుల్ రషీద్, యాకయ్య, అంజి, భద్రయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలను నమ్మకూడదు

**- పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**

**- ఎస్సై శ్యాంసుందర్**

*డోర్నకల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:*
నేటి సమాజంలో మూఢనమ్మకాలను నమ్మడంతో అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, మూఢనమ్మకాలను నమ్మి మోసపోవద్దని ఎస్సై శ్యాంసుందర్ అన్నారు. బుధవారం మండలంలోని బూర్గుపాడు గ్రామంలో మూఢనమ్మకాలపై పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుడుంబా నిర్మూలన కోసం గ్రామంలోని యువకులు చైతన్యంతో పనిచేయాలని అందుకు పోలీసుల సహకారం ఉంటుందన్నారు. గుడుంబా కాచి విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎలాంటి సంఘటన జరిగినా అధికారులకు వెంటనే సమాచారమివ్వాలని ప్రజలను కోరారు. మూఢనమ్మకాలతో గ్రామాలలో ఘర్షణ వాతావరణం నెలకొల్పితే ఎంతటి వారైనా సరే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బజ్జూరి ప్రమీల వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ నీలం కృష్ణ, పోలీస్ సిబ్బంది ముజారఫ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## అత్యాచారం చేసిన నిందితులను శిక్షించాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:*
గుజరాత్‌లోని బిల్కిస్ భానును అత్యాచారం చేసిన 11 మంది రేపిస్టులను శిక్షించాలని మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మామిళ్ల



సామలక్ష్మి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. బిజెపి ప్రభుత్వం కావాలని దుండగులను క్షమాభిక్ష పేరుతో విడుదల చేసిందని క్షమాభిక్షను రద్దు చేసి యథావిధిగా శిక్షను కొనసాగించాలని కోరారు. దేశంలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుంటే బిజెపి ప్రభుత్వం నోరు మెదపడం లేదని ఇలాంటి పాలకులకు బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి, నాదెండ్ల పద్మ, ఎండి. ఫాతిమా, అలీమా, పద్మ, రఫియా, గంగ, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

## బాలుని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన 100

*తొర్రూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త:*
గత రెండు రోజుల క్రితం ఇంటి నుండి చదువుకోసం పాఠశాలకు బయలుదేరిన బాలుడు ఖమ్మం జిల్లా ప్రాంతానికి చెందిన భాషబోయిన కుషల్ రాజా అనే విద్యార్థి తిరిగి ఇంటికి రాకుండా సైకిల్‌పైనే ఖమ్మం నుండి తొర్రూరు పట్టణాకి సుమారు 65 కిలోమీటర్లు రాగా మాటేడు గ్రామ శివారు ప్రాంతానికి చేరుకోగానే చీకటి పడడంతో భయాందోళనకు గురవుతున్న క్రమంలో గ్రామానికి చెందిన కొంతమంది ఆ బాలుడుని చూసి 100కి సమాచారం ఇవ్వగా వెంటనే బ్లూ కోల్ట్ పోలీస్ సిబ్బంది రాజు అక్కడికి చేరుకొని బాలుడి సమాచారం తెలుసుకొని తల్లిదండ్రులకు తెలియపరచారు. అందుకు బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో బాలుని తల్లిదండ్రులకు ఎస్సై పిల్లల రాజు అప్పచెప్పారు. దీంతో తల్లిదండ్రులు పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై ప్రభాకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది కృష్ణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## పనులలో జాప్యం చేయకుండా సత్వరమే పూర్తిచేయాలి

**- మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి**

*మహబూబాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:*
జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో నిర్మిస్తున్న వైకుంఠధామం పనులను మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి పరిశీలించారు. బుధవారం అధికారులతో కలిసి పనులు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి పెండింగ్ పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రసన్న రాణి, వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, డిఈ ఉపేందర్, ఏఈ సురేష్, మార్నేని కిరణ్, ఈఈ క్రాంతి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఆసరా పెన్షన్ల అశలు ఆవిరైపోతున్నాయి

## అర్హూలకు అందటం లేదని ఆరోపనలు
## వాహనం ఉందని కొత్తపెన్షన్లు నిలిపివేత
## కలెక్టర్ చొరువ చూపాలంటున్న లబ్దిదారులు

నర్సింహులపేట,అక్టోబర్ 12,ప్రభాతవార్త

పేదప్రజలకు చేయూత నివ్వాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఆసరా పథకానికి శ్రీకారం చుట్టింది.ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజలకు నేరవేర్చడంకోసం వృద్దాప్య పెన్షన్ అర్హతకు 67నుండి 57కు తగ్గించింది.ఈ క్రమంలో 57సంవత్సరాలు పూరైన వారందరి నుండి నూతన పెన్షన్ల కోసం ప్రభుత్వం ధరఖాస్తులు తీసుకుంది.ఎంపిడిఓ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకున్నవారు ఉన్నారు.నేరుగా మీసేవలో ధరఖాస్తు చేసుకున్న వారు ఉన్నారు.స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా ప్రభుత్వం నూతన పెన్షన్లను మంజూరి చేసింది.



**అర్హూలకు రాలేదని ప్రతిపక్షాల ఆరోపనలు**

అర్హూలకు మంజూరి జాబితాలో పేర్లు రాలేదని,పెన్షన్ల మంజూరిలో పలు అవతవుకలు జరిగాయని మండలంలో రాజకీయ ఆరోపనలు వెల్లువెత్తుతున్నాయి.అయితే అనర్హూలకు నూతన పెన్షన్ జాబితాలో పేర్లు వచ్చాయని ఆరోపనలు వస్తున్నాయి.ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపించిన అర్హూలను న్యాయం జరిగేల చర్యలు తీసుకోవాలని వివిద రాజకీయ పార్టీలతోపాటు,మండల ప్రజలు,లబ్దిదారులు కోరు తున్నారు.

**నిబంధనల మేరకు పెన్షన్లు మంజూరి చేస్తాం : ఎంపిడిఓ**

వివిధ రకాల పెన్షన్లు ధరఖాస్తు చేసుకున్నవారికి పెన్షన్లు మంజూరయ్యాయి.ప్రభుత్వ నిబంధనల మేరకు 7ఎకరాల మెట్టపోలంపైగా ఉన్నవారికి లేదా కుటుంబంలో వాహానం ఉన్నట్టైయితే అనర్హూలుగా పరిగణలోకి తీసుకుంటాం.అన్ని అర్హతలు ఉన్నప్పటికి పెన్షన్ రాకపోతే పరిష్కరిస్తాం.



**భర్త మృతిచెంది 2సంవత్సరాలైన పెన్షన్ రాలేదు : ఆవుల ఉమ**

నా భర్త మృతిచెంది 2సంవత్సరాలైన పెన్షన్ రాలేదు,నాకంటే వెనుక ధరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ వచ్చింది.నేను కూలీకి పోయి ఇద్దరు పిల్లలను సాదుకుంటున్న అధికారులు కణికరించి పెన్షన్ ఇప్పించండి.

**ఎమ్మెల్యే చేతుల మీదుగా అసరా కార్డు ఇచ్చారు,పోస్టాఫీసులో రాలేదంటున్నారు : వెన్నం సువర్ణ**

మండలంలోని ఎర్రలచ్చయ్య బంజరకు చెందిన వెన్నం సువర్ణ అనే నేను ఎమ్మెల్యే రెడ్యానాయక్ చేతుల మీదుగా అసరా కార్డు ఇచ్చారు,పోస్టాఫీసులో రాలేదంటున్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో అడిగితే మీమను మరాలు పేరు మీద వాహానం ఉందని,భూమి ఉందని నిలిపివేశామని తెలుపుతున్నారు.నా పెన్షన్‌కు మా మనువరాలు భూమికి ,వాహానానికి ముడిపెట్టడమేమిటీని ప్రశ్నిస్తు ,తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# తొర్రూరు వార్త

## ఆశావర్కర్ల సేవలు అమోఘం

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 12, ప్రభాతవార్త:

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని కమ్యునిటి హెల్త్‌సెంటర్‌లో వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి అధ్యక్షతన ఏర్పాటుచేసిన మండలంలోని



ఆశావర్కర్లకు చీరల పంపిణీ కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య ముఖ్యఅతిథులుగా పాల్గొని చీరలు పంపిణీ చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ ప్రతియేటా బతుకమ్మ చీరలతోపాటు ఆశా వర్కర్లకు చీరలు అందిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశాల మేరకు తాము ఈ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. కరోనా మహమ్మారి విజృంభించిన సమయంలో ఆశావర్కర్ల సేవలు అమోఘమన్నారు. తమప్రాణాలను ఫణంగా పెట్టి ఇంటింటికి తిరిగి కరోనా రోగులకు సేవలు చేసిన వారి ఋణం తీర్చుకోలేనిదన్నారు. ప్రజల ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ద వహించే ఆశావర్కర్లను తమ చేతుల మీదుగా చీరలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుర్రం రాజు, డాక్టర్ ప్రసన్నకృష్ణ, సూపర్‌వైజర్ రమణ, ఏఎన్‌ఎంసునీత, వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

పాలకుర్తి, అక్టోబరు 12, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు సోమన్న అన్నారు. బుధవారం మండలకేంద్రంలో సీఐటీయు మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన ఎనిమిదేళ్లలో కార్మికులకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పోరేట్ వ్యాపార యజమానులకు అనుకూలంగా చట్టాలు కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చారని అన్నారు. ఎనిమిదిగంటల పని 12గంటలకు పెంచారని పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు పెంచడం లేదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలపై ఈనెల 14న పాలకుర్తిలో జరిగే మండల మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యక్రమాలను రూపకల్పన చేస్తామని మండలంలోని కార్మికులందరూ పెద్దఎత్తున పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.వెంకన్న, అనిల్, నవీన్, నర్సయ్య, సోమనర్సయ్య, పాల్గొన్నారు.

## 14న సోమన్న ఆలయంలో సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం

పాలకుర్తి, అక్టోబరు 12, ప్రభాతవార్త:

పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈనెల 14న ఉదయం 11గంటలకు కొబ్బరికాయలు ఇతర పూజాద్రవ్యములు అమ్ముకునే హక్కు(అభిషేక పూజ సామాగ్రి, వాహన పూజాసామాగ్రి మినహాయించి) కొబ్బరి చిప్పలు పోగుచేసుకునే హక్కు సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రజనీకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు ఈనెల 13న గురువారం సాయంత్రం 5గంటలవరకు దేవస్థానం కార్యాలయంలో రూ.1వేయి చెల్లించిటెండర్‌షెడ్యూల్ పొందగలరని తెలిపారు. పూర్తి వివరాలకు ఆలయ ఈవో కార్యాలయాన్ని సంప్రదించాలని ఈవో కోరారు.

## పశువుల్లో లంపివ్యాధి అప్రమత్తం కావాలి

పెద్దవంగర,అక్టోబర్ 12,ప్రభాతవార్త



పశువుల చర్మంపై దుద్దర్లు,బబ్బులు కనిపిస్తే వెంటనే అప్రమత్తం కావాలని సర్పంచ్ ధావరత్ రాజేందర్ అన్నారు. మండలంలోని పడమటితండ గ్రామంలో బుధవారం పశువైద్యధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో 250 పశువులకు లంపి స్క్రిన్ వ్యాధీ నివారణ టీకాలు వేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పశువుల వ్యాధిపట్ల రైతులు అవగాహన కల్పించుకోవాలని,నాలుగు నెలలు నిండిన పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు.గ్రామంలోని పాడి రైతులందురూ తమ పశువుల చర్మంపై దుద్దర్లు.బబ్బులు కనిపిస్తే వెంటనే అప్రమత్తం కావాలని ,ఆ విషయాన్ని అందుబాటులో ఉన్నా పశువైద్య సిబ్బందికి తెలియజేయాలని వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సుమన్,గోపాల మిత్ర సేవ సభ్యులు నాలి వెంకన్న,ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్,వార్డు మెంబర్ స్వరూప,గ్రామస్థులు తదితరులు పాల్గోన్నారు.

## ఓటమి భయంతొనే కార్యాలయం కాల్చివేత

నెల్లికుదురు,అక్టోబర్ 12,ప్రభాతవార్త

తెలంగాణలో జరుగుతున్న మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అభ్యర్ధి పాల్వాయి శ్రవంతిరెడ్డి గెలుస్తుందనే ఓటమి భయంతోనే పాలక పార్టీలు కాంగ్రేస్‌పార్టీ కార్యాలయం కాలి ్చవేతకు పాల్పడ్డారని యువజన కాంగ్రేస్ నాయకులు,స్ధానిక వార్డు సభ్యులు వరిపెల్లి పూర్ణచందర్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ... .నల్లగొండ జిల్లా చండూరు కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో అగ్నిప్రమాధానికి కారణం తెరాస,బిజేపిలే అన్నారు.ప్రజలు కాంగ్రేస్ పక్షాన ఉన్నాక ఎన్నికుట్రలు పన్నినా మునుగోడులో గెలిచేది కాంగ్రేస్‌పార్టీయే అన్నారు. కాంగ్రేస్‌పార్టీ కార్యాలయం కాల్చివేయడంను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.



## ఆదర్శ గ్రామంగా బ్రాహ్మణకొత్తపెల్లి

నెల్లికుదురు,అక్టోబర్ 12,ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామాన్ని స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో బాగంగా ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసినట్లు ఎంపిడిఓ



శేషాద్రీ తెలిపారు.బుధవారం బ్రాహ్మణకొత్తపెల్లిగ్రామంలో సర్పంచ్ చింతకుంట్ల యాకయ్య,ఎస్‌బిఎం కోఆర్డినేటర్ శ్రావణ్‌కుమార్,ఎంపివో బండారు పార్ధసారధితో కలిసి గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.గ్రామంలోని ప్రతి 50 కుటుంబాలకు స్వచ్ఛదూతలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిర్రయాకాంతం,వార్డు సభ్యులు బొల్లు మురళి,కారెం ప్రశాంత్,పంచాయతీ కార్యదర్శి అశ్వీనితోపాటు పలువురు పాల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

చిన్నగూడూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశువైద్యాధికారి టి. సుధాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పశు వైద్యశాలను జిల్లా పశు వైద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పశువులను తీసుకొచ్చిన ప్రతి రైతుకు అందుబాటులో ఉండి వారికి సహకరించాలన్నారు. పశువుల పట్ల రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని రైతులకు సూచించారు. పశువులకు మందులు,ఇంజక్షన్లు ప్రభుత్వం నుండి ప్రతి ఒక్క రైతుకు అందేవిధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి లక్ష్మి, సిబ్బంది బక్క నాయక్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.



# కోతఖానకు కరెంటు కావాలె

*గూడూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త*

గూడూరు మండల కే ంద్రంలో ఉన్న పోస్టుమార్టం గదికి విద్యుత్ సరఫరా సౌకర్యం లేని పరిస్థితి నెలకొని ఉంది. పట్టణ శివారులోని పాకాల వాగు వద్ద ఈ భవనం ఏర్పాటు చేసి పదేళ్లు కావస్తుండగా విదు ్యత్ సౌకర్యం విశయంలో పట్టించుకున్నవారు లేరు. మాజీ ఎంపి సీతారాంనాయక్ పుణ్యమా అని అప్పట్లో పోస్టుమార్టం గది ముందు ఏర్పాటు చేసిన ఓ సోలార్ లైట్ తప్ప అక్కడ ఏమీ లేదు. విద్యుత్ సౌకర్యం లేని కారణంగా భవనంలో లైట్లు అందుబాటులో లేకుండా ఉంది. మృతదేహాలను నిల్వ ఉంచడానికి ఫ్రీజర్ సౌకర్యం ఏర్పాటు చేయడానికి కూడా అవకాశం లేకుండా ఉంది. ఫా ్యన్లు లేకపోవడం వల్ల పోస్టుమార్టం నిర్వహించే వారు ఇబ్బందులు పడాల్సి న పరిస్థితి నెలకొని ఉంది. గూడూరు పోలీస్ సర్కిల్‌లోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల నుండి పోలీసు కేసులకు సంబంధించి మృతదేహాలను పోస్టుమార్టం కొరకు ఇక్కడికే తరలిస్తారు. సమయం దాటిన తర్వాత పోస్టుమార్టంకు తరలించే మృతదేహాలను చీకట్లోనే పడేయాల్సి న పరిస్థితి ఉంది. విదు ్యత్ ఎల్‌టి లైన్ లేని కారణంగా ఇంతకాలంగా పోస్టమార్టం గదికి విద్యుత్ సౌకర్యం కల్పించలేక పోయినట్లు చెపుతుండగా స్థంభాలు వేయించి విదు ్యత్ సౌకర్యం ఏర్పాటు చేయించేందుకు ఇప్పటి వరకు ఎవరు పట్టించుకోలేదు. కాగా ప్రస్తుతం పట్టణ శివారులోని వడ్డెరిగూడెం గ్రామానికి కొత్తగా ఎల్‌టి లైన్ నిర్మాణం చేపట్టారు. పాకాలవాగు వంతెన మీదుగానే ఈ లైన్‌ను వెస్తున్నారు. ఈ లైన్ ద్వారా పోస్టుమార్టం భవనానికి విద్యుత్ సరఫరా సౌకర్యం కల్పించే అవకాశం ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు దీనిపై ధృష్టి సారించి పోస్టుమార్టం భవనం వద్ద విద్యుత్ సౌకర్యం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి బైఠాయింపు

*గూడూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త*

తనతో నాలుగు సంవత్సరాలుగా ప్రేమాయణం నెరుపుతూ పెండ్లి అనే సరికి ముఖం చాటేస్తున్నాడని ఆరోపిస్తూ ఓ యువతి తన ప్రియుడి ఇంటి ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న పరిస్థితి మండలంలోని తేజావత్ రాంసింగ్ తండాలో నాలుగు రోజులుగా కొనసాగుతున్నది. తండావాసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. రాంసింగ్‌తండాకు చెందిన సందీప్, చర్లతండాకు చెందిన సౌజన్యలు నాలుగు సంవత్సరాలుగా పరస్పరం ప్రేమించుకుంటున్నారు. వీరిద్దరు ఉన్నత విద్యను అభ్యసిస్తుండగా తమ ప్రేమను పెళ్లిగా మార్చుకొని జీవితంలో ఒకటవ్వాలనుకున్నారు. అయితే ఇప్పుడు పెళ్లి ప్రస్తావన తేగానే తన తల్లిదండ్రుల మాటలు విని సందీప్ ముఖం చాటేస్తున్నాడని, తనను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ సౌజన్య రాంసింగ్ తండాలోని ప్రియుడి ఇంటికి వచ్చి అతని కుటుంబ సభ్యులను నిలదీసింది. హైదరాబాద్‌లోనే ఉన్న సందీప్ తండాకు రావాలని డిమాండ్ చేస్తూ సౌజన ్య నాలుగు రోజులుగా అతని ఇంటి ముందు బైఠాయించింది. ఈనోటా ఆనోటా ఈ విశయం బుధవారం బహిరంగం కాగా అక్కడికి వెళ్లిన విలేకరుల ముందు సౌజన ్య తన గోడు వెళ్లబోసుకుంది. తనకు న్యాయం చేయాలని, సందీప్‌తోనే తన వివాహం జరిపించాలని వేడుకుంది. ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు కూడా ఆమెకు మద్దతుగా ఆమెతోపాటే ఉండడం గమనార్హం.



# ఎఫ్‌బిఓను విధుల నుండి తొలిగించాలి

## తుడుందెబ్బ నాయకుల డిమాండ్

*గంగారం, అక్టోబర్ 12, ప్రభాతవార్త*

మండలంలోని చింతగూడెంలో పోడు భూములు సర్వే సందర్భంగా ప్రజల పక్షాన ప్రత్యక్షంగా పాల్గొన్న విలేకరి పల్లె సురేష్‌పై భౌతికదాడికి పాల్పడిన అక్కడి ఫారెస్టు బీట్ అధికారి దారావత్ రమేష్‌ను విధుల నుండి తొలిగించాలని తుడుందెబ్బ నాయకులు డిమాండ్ చేసారు. లేనితీరుకు దశలవారీగా ఆందోళన చేపడతామని స్పష్టం చేసారు. గంగారంలో బుధవారం జరిగిన తుడుందెబ్బ సమావేశంలో పాల్గొన్న తుడుందెబ్బ రా ష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి మాట్లాడుతూ చట్టాన్ని తన చేతిలోకి తీసుకొని బీట్ అధికారి విలేకరి పట్ల అమర్యాదగా మాట్లాడుతూ భౌతిక దాడికి పాల్పడడాన్ని తుడుందెబ్బ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. దీనిని హత్యాయత్న కుట్రగా భావిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఒకపక్క ఆదివాసీ గిరిజనుల భూసమస్యల పరిష్కారం కొరకు సాగు భూములకు హక్కుపత్రాలు ఇచ్చే ప్రక్రియలో భాగంగా చేపట్టిన సర్వేలో బీట్ అధికారి వ్యవహరించిన తీరును ప్రశ్నించిన పాత్రికేయుడిపై భౌతికదాడికి పాల్పడడం అతని రౌడీయిజాన్ని బహిరంగపరుస్తున్నదన్నారు. ఇలాంటి అధికారిని వెంటనే విధుల నుండి తొలిగించాలని డిమాండ్ చేసారు. గతంలో కూడా పోడు సాగు చేసుకుంటున్న ఆదివాసీలపై పలువురు అటవీ అధికారులు దురుసుగా, అమానవీయంగా వ్యవహరించిన సంఘటనలు ఉన్నాయని, గతంలో ఈ విధంగా వ్యవహరించిన, ఇప్పుడు కూడా అనుచితంగా వ్యవహరిస్తున్న అధికారులపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని తుడుందెబ్బ నాయకులు డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో సిద్దబోయిన సంజీవ్, పడిగె నాగేశ్వర్‌రావు, తాటి సునీల్, పడిగె మంగయ్య, కుంజ నర్సింగరావు, దారం సమ్మయ్య, బిజ్జ నర్సయ్య, పెనుక వెంకన్నలు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా కిసాన్‌మోర్చ అసెంబ్లీ కన్వీనర్‌గా రెడ్డబోయిన అంజయ్య

*బచ్చన్నపేట, అక్టోబరు 12, ప్రభాతవార్త:*

బీజేపీ పార్టీ జిల్లా కిసాన్ మోర్చ అసెంబ్లీ కన్వీనర్‌గా మండలంలోని కట్కూరు గ్రామానికిచెందిన రెడ్డబోయిన అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీజేపీ మండల అధ్యక్షులు సద్దిసోమిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జనగామ జిల్లాలో జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి అధ్యక్షతన ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ జనగామ జిల్లా కిసాన్ మోర్చ అసెంబ్లీ కన్వీనర్‌గా రెడ్డబోయిన అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లానాయకులు వివిధ మండలాల నాయకులు పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన నాయకులను శాలువాలతో సన్మానించారు. అనంతరం రెడ్డబోయిన అంజయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు బాధ్యతలు అప్పగించినందుకు బీజేపీ పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని, తమ ఎన్నికకు సహకరించి అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి, మండల కార్యదర్శి గణేష్, కట్కూరు గ్రామశాఖ అధ్యక్షులు కదునూరి పాండు, దళితమోర్చ అధ్యక్షులు యనమల పరిచయ, పార్టీనాయకులు పాల్గొన్నారు.



# ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్రం..: సీపీఐ

*జఫర్‌గడ్, అక్టోబరు 12, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని జివారి రమేష్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో సీపీఐ జాతీయ మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14న విజయవాడలో జరుగు బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలకేంద్రంలో ప్రచారం నిర్వహించి విరివిగా విరాళాలు సేకరించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారని విమర్శించారు. చలో విజయవాడ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బొమ్మినేని వెంకట్‌రెడ్డి, యాకూబ్‌పాషా, చంద్రమౌళి, రడపాక యాదగిరి, మంద బుచ్చయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.






# మృతురాలి కుటుంబానికి సాయం

*గూడూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త*

స్థానిక హనుమాన్ భక్తమండలి సభ్యుడైన నాగెల్లి భిక్షపతి తల్లి ఇటీవల



మృతి చెందగా భక్తమండలి ఆధ్వర్యంలో బుధవారం అతనితోపాటు అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.5వేల నగదుతో పాటు 50 కేజీల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో భక్తమండలి సభ్యులు శ్రీపాల్‌రెడ్డి, మల్లయ్యగౌడ్, సంపత్, నాగస్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గంగారంలో కొముంభీం వర్ధంతి

*గంగారం, అక్టోబర్ 12, ప్రభాతవార్త*

గంగారం మండల కేంద్రంలో ఆదివాసీ పోరాట యోధుడు కొమురంభీం 82వ వర్థంతి వేడుకలను ఆదివాసీ ఉద్యోగుల సంఘం, తుడుందెబ్బల సంయుక్త ఆధ్వర ్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోమురంభీం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదివాసీల అభ్యున్నతే ధ్యేయంగా, జల్-జంగిల్-జమీన్ నినాదంతో వీరోచితంగా పోరాటాలు చేసిన కొమురంభీం ఆదివాసీలకు ఆరాధ్య దైవమని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి బూర్క యాదగిరి, సర్పంచ్ చింత సారక్కబక్కయ్య, ఉపసర్పంచ్ జెజ్జరి నర్సింహారావు, ఆదివాసీ ఉద్యోగుల సంఘం నాయకులు ముడిగ రాంచందర్, మొల్కం లక్ష్మీనర్సు, జెజ్జరి లక్ష్మీనర్సు, బూర్క భరత్, సువర్ణపాక వెంకటరత్నం, వీరబోయిన సమ్మయ్య పాల్గొన్నారు.

# సీఐటీయు మండల మహాసభను జయప్రదం చేయండి

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 12, ప్రభాతవార్త:*

ఈనెల 16న డివిజన్‌కేంద్రంలోని శ్రీవాణి గురుకులంలో నిర్వహించే సీఐటీయు స్టేషన్‌ఘన్‌పూర్ మండల మహాసభ కరపత్రాన్ని మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కొడెపాక యాకయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడానికి 16న మహాసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలో అన్నిగ్రామాల నుంచి వివిధ శాఖలలో పనిచేసే కార్మికులు అధికసంఖ్యలో పాల్గొంటారని, మహాసభ ప్రారంభానికి ముందు భారీ ర్యాలీతో కార్మికుల ప్రదర్శన, ఆరోజు మండలంలో ఉదయం 10గంటలకు స్థానిక రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ మీదుగా మహాసభ ప్రాంగణానికి చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో వెలిశాల రాజు, లింగనబోయిన యాదగిరి, వెలిశాల చినరాజు, గుడిశాల సోమన్న, కలకోటి కొమురయ్య, తోడంగల అనిల్, గొడిశాల పరశురాములు, లింగనబోయిన రాజ్‌కుమార్, గొడిశాల కుమార్ పాల్గొన్నారు.



# జలగలంచ రోడ్డుకు జ్వరమొచ్చిందా ..?





**జలగలంచ నుండి మొండ్యాలతోగు వరకు పాడైన రోడ్డు**

**గుంతలు పడి ప్రమాదకరంగా మారిన వైనం**

**ఇసుక లారీలు దిగబడితే అంతే సంగతులు**

**వాహనాల రాకపోకలు నిలిచిపోయి అడవిలో ఇక్కట్లు**

**సంబందిత శాఖ అధికారులు తూ .. తూ మంత్రంగా పనులు**

**ఇసుక లారీలను నియంత్రణ చేస్తేనే రోడ్డు బాగుపడేది**

**తాడ్వాయి, ప్రభాతవార్త :**

ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి మండలం లోని పలు గ్రామాల ప్రజలు ప్రయాణించాలంటే జలగలంఛ రోడ్డు ద్వారానే వెళ్ళాల్సి వస్తుంది. జలగలంఛ రోడ్డుకు జ్వరమొచ్చిందా అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఇసుక లారీలు అధికలోడుతో వెళ్లడం మూలంగా రోడ్డుపై గుంతలు పడి దిగపడుతున్నాయి. నెల రోజుల్లో నాలుగు దఫాలుగా లారీలు దిగబడడం పోలీసు అదికారులు క్రేన్‌లతో తొలగించడం వంటి పనులు చేస్తున్నారు. పదే పదేగా ఇలాగే జరుగుతుండడంతో జలగలంఛ రోడ్డంతా పాడైపోయింది. ఈ రోడ్డును పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆరోపణలు వస్తున్నాయి. గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ఇసుక లారీలు దిగబడితే ఇక అంతే సంగతులు. ఈ విదంగా రోడ్డు అధ్వానంగా మారింది. లారీలు దిగబడ్డాయంటే పసరా నుండి తాడ్వాయి మధ్యగల వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. వైద్యం చేసే డాక్టర్లు అవస్థలు పడుతున్న రోడ్లు. దిక్కు తోచని స్థితిలో రోడ్డు. జిల్లా కలెక్టర్ అయిన రోడ్డు పట్టించుకుంటేనే సరైన వైద్యం అందుతుందని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారులు అంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు గుంతలు పడిన ప్రదేశాలలో మట్టి పోస్తూ తూ .. తూ .. మంత్రంగా పనులు చేపించి చేతులు దులుపుకుంటున్నారు. ఇదిలా ఉండగా మంగపేట, చుంచుపల్లి, దూనెపల్లి, మణుగూరు ఇసుక క్వారీల నుండి వందలాది లారీలు ఇసుకను తరలిస్తున్నాయి. ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న లారీలు గూడెంలలోనే రోడ్డు పాడైందని అంటున్నారు. ఈ లారీలను నియంత్రణ చేస్తే రోడ్డు బాగుపడుతుందని అంటున్నారు.

# గ్రూప్-I ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి..

## టిఎస్పీఎస్సీ ఛైర్మన్ జనార్దన్ రెడ్డి

## జిల్లాలో 2373మంది అభ్యర్తులు



**భూపాలపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

ఈనెల 16న గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి జిల్లా కలెక్టర్‌లను, సంబంధిత అధికారులను సూచించారు. బుధవారం హైదరాబద్ కలెక్టరేట్ నుంచి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి ఇతర సభ్యులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 16న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో సమాశంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ సురేందర్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..హల్ టికెట్‌లను ఇప్పటి వరకు డౌన్‌లోడ్ చేసుకోని వారు వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. బయోమెట్రిక్ హాజరు దృష్ట్యా ఉదయం 8:30నిమిషాల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి అని అన్నారు. ఉదయం 10:15ల తర్వాత పరీక్షా కేంద్రంలో అనుమతి ఉండదన్నారు. హల్‌టికెట్‌తో పాటు బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డు తీసుకోని రావాలన్నారు. సిసి కెమెరాలు, పోలీసు బందోబస్తులో పరీక్ష నిర్వహణ ఉంటుందన్నారు. అభ్యర్థులు ఒకరోజు ముందుగా పరీక్షా కేంద్రానికి వెళ్లి పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలన్నారు. జిల్లాకు సంబంధించి అభ్యర్తుల సందేహల నివృత్తి కోసం 9030632608 నంబర్‌తో కాల్ సెంటర్ ఏర్పాటు అని తెలిపారు. అభ్యర్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షను పకడ్బందీగా సజావుగా నిర్వహించేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి పూర్తి చేయాలన్నారు.

గ్రూప్-1 పరీక్షలు సజావుగా నిర్వహించే దిశగా కలెక్టర్‌లను ఛీఫ్ కో-ఆర్డినేటింగ్ అధికారులుగా, అదనపు కలెక్టర్‌లను అదనపు కో-ఆర్డినేటింగ్ అధికారులుగా నియమిస్తున్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ..జిల్లాలో 2373మంది అభ్యర్తులు పరీక్షకు హజరౌతున్నారని వీరికోసం 9పరీక్ష కేంద్రాలను పిద్ధం చేశామని, సిసి కెమెరాల ఏర్పాటుతో పాటు, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్‌లు, ఇన్విజిలేటర్‌లు, ఇతర సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. అభ్యర్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

జిల్లా ఎస్పీ జె.సురేందర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి పరీక్షా కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రతి పరీక్షా కేంద్రంలో మహిళ పోలీస్ సిబ్బందిని ఉండే విధంగా ఏర్పాట్లు చేశామని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పి సురేందర్ రెడ్డి, ఏసిఎల్‌బి దివాకర; ఆర్‌డిఓ శ్రీనివాస్, డిఈఓ, లైజన్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్‌లు, తహశీల్దార్‌లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

**ములుగు, అక్టోబర్ 12, ప్రభాతవార్త :**

జిల్లాలో గ్రూప్ ప్రిలిమినరీ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ం పబ్లిక్ సర్వీసెస్ మొదటిసారిగా రాష్ట్రంలో గ్రూప్ 1 ప్రిలిమిరీ పరీక్షలు నిర్వహిస్తుందని తెలిపారు. ములుగు జిల్లాలో 1933 అభ్యర్తులు పరీక్షకు హాజరవుతారని జిల్లాలో మొత్తం 7 సెంటర్‌లలో పరీక్ష రాయనున్నారని ఆయన పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు వచ్చే అభ్యర్థులు వాచ్, షూ, పర్స్, క్యాలిక్యులేటర్ వంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట ్స‌ను అనుమతించబోమని తెలిపారు. పరీక్ష సమయం 10.30 నిమిషాలకు ప్రారంభమవుతుందని, పరీక్షలు రాసే అభ్యర్థులు బ్లూ, బ్లాక్ పాయింట్ పెన్నులు వెంట తెచ్చుకోవాలని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు 10.15 నిమిషాలకు సెంటర్ వద్ద ఉన్న గేట్లు మూసివేస్తారని, బయో మెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు ఖచ్చితంగా 1 గంట 30 నిమిషాలు ముందు అభ్యర్థులు పరీక్షా సెంటర్‌కు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్షా కేంద్రాల ప్రాంగణంలో సెల్ ఫోన్ అనుమతించబోమని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్ డౌన్‌లోడు చేసుకున్న తరువాత ఫొటో సరిగా రాని పక్షంలో 3 పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు గెజిటెడ్ అధికారి ధృవీకరణతో పరీక్షా కేంద్రానికి తీసుకురావాలి ్స ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద సూపరిండెంట్‌లు, లైజన్ ఆఫీసర్స్‌లను ఏర్పాట్లు చూస్తారని, అదేవిధంగా తనిఖీ కోసం మహిళ పోలీసులు, పురుష పోలీసులను బందో బస్తుకై ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ నెల 16న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా నిర్వహించే ఈ పరీక్షకు సంబంధించి అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ లోని 18004250520 ఫోన్ నెంబర్‌కు కార్యాలయం పనివేళల్లో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అలాగే పోడు భూములపై ఆయన మాట్లాడుతూ సర్వే నవంబర్ 10 వరకు పూర్తి చేస్తామని, ఎఫ్‌ఆర్‌సి తీర్మాణం మేరకు పట్టాలు జారీ చేస్తామని తెలిపారు.



**సందేహాల నివృత్తికి 18004250520**

**జిల్లా లో 7 పరీక్ష సెంటర్ల ఏర్పాటు**

**1933 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు**

**ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**

పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులు 2005 సంవత్సరానికి ముందు నివాసం, రేషన్ కార్డు, ఓటర్ కార్డు ఆధార ంగా పరిగణించి పోడు రైతులకు పట్టాలు జారీ చేస్తామని వివరించారు. జిల్లాలో 34 వేల 22 దరఖాస్తులకు గాను 4500 క్లెయిమ్‌లు పరిశీలించామని, డాక్యుమెంట్ తప్పనిసరి వాటిని స్కాన్ చేసి గ్రామసభ దరఖాస్తుకు ఆధారాలు జతపరచాలని తెలిపారు. జిల్లాలో 90 వేల ఎకరాల పోడు భూములున్నాయని, 75 వేల మంది రైతులకు రైతుబంధు ఇస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్, డిఆర్‌ఓ కె. రమాదేవి, ఏఓ విజయ భాస్కర్, డిపిఆర్‌ఓ ఎండీ. రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-I పరీక్షలను సమన్వయంతో విజయవంతంగా నిర్వహిస్తాం

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్రూప్-1 పరీక్షలను సమన్వయంతో విజయవంతంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఉన్నతాధికారులను నివేదించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్స్ హాల్‌లో హైదరాబాద్ నుంచి గ్రూప్-1 పరీక్షల నిర్వహణ తీరుపై జిల్లాల వారీగా కలెక్టర్లతో సెక్రటరీ అనిత రామచంద్రన్ సంబంధిత అధికారులతో కమిషన్ సభ్యులతో కలిసి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ జనార్దన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య జిల్లాలో గ్రూప్-1 పరీక్షల నిర్వహణకై చేసిన ఏర్పాట్లను వివరిస్తూ జిల్లాలో ఈనెల 16వ తేదీన నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షలకు 3410మంది అభ్యర్థులు హాజరవుతున్న దృష్ట్యా 14కేంద్రాలలో అన్ని విధాల ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. దివ్యాంగులకు గర్భిణీ మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రూప్-1 పరీక్షల నిర్వహణపై అధికారులకు సమగ్రంగా వివరిస్తూ అవగాహన పరిచామని అదేవిధంగా కేంద్రాలను సందర్శించి పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ చీఫ్ సూపరింటెండెంట్ పాత్ర ప్రధానమని తెలిపారు. సీసీకెమెరాలు తప్పనిసరిగా ప్రతీ రూమ్‌లో ఉండాలని, క్లాస్‌రూమ్‌లోనే ప్రశ్నపత్రాల కవరును ఓపెన్ చేయాలని, అదేవిధంగా జవాబుపత్రాలను కూడా పరీక్ష ముగిసిన అనంతరం అభ్యర్థుల ఎదుటనే క్లాస్‌రూమ్‌లోనే సీల్ చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ డెస్క్, బయోమెట్రిక్ విధానం పటిష్టంగా నిర్వహించాలన్నారు. దివ్యాంగులకు వీల్‌చైర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, ఆర్డీవోలు మధుమోహన్,



కృష్ణవేణి, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, విద్యాశాఖ అధికారి రాము, మున్సిపల్ కమిషనర్ రజిత, 14కేంద్రాల అధ్యాపకులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.